సాక్షి 24|7

కర్నూలు

మంగళవారం 29-8-2017

- వెలుగులు చూడని గిరిజన గూడేలు
- సక్రమంగా వెలగని సోలార్ దీపాలు
- విద్యుత్ సరఫరాకు అడ్డొస్తున్న అటవీ చట్టాలు
- జంతువుల నుంచి కాపాడుకునేందుకు మంటలు వేసుకుంటున్న గిరిజనులు
- దినదిన గండంగా జీవనం

చీకటి బతుకులు



7లో



గౌరీపుత్రాయ.. గణేశ్వరాయ..

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే నిమజ్జనం చేయగా..మరికొన్ని చోట్ల పూజలు కొన సాగిస్తున్నారు. కర్నూలు నగరంతో పాటు ఆదోని, నంద్యాల తదితర పట్టణాల్లో గణనాథులు భక్తుల నుంచి పూజలందుకుం టున్నారు. ఆదోనిలోని షరాఫ్ బజారులో కాళభైరవుడి రూపంలో దర్శనమిస్తున్న మట్టి గణనాథుణ్ని ఈ చిత్రంలో చూడొచ్చు.

వివరాలు 8,9 లో



నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు దృశ్యం

ప్రలోభాలదే పైచేయి

డబ్బు, అధికారంతోనే టీడీపీ గెలుపు



టీడీపీ కేవలం డబ్బు, అధికారంతోనే ఉప ఎన్నికలో విజయం సాధించింది. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి మా పార్టీ శ్రేణులను టార్గెట్ చేయడమే కాకుండా ప్రలోభాలకు గురిచేశారు. లొంగని వారిని సోదాల పేరిట భయపెట్టారు. అభివృద్ధి చేస్తానని చంద్రబాబు చెప్పిన మాటలను ప్రజలెవరూ నమ్మలేదు. కేవలం పింఛన్‌లు, కార్డులు తొలగిస్తారన్న భయంతోనే టీడీపీకి ఓటు వేశారు. భూమా కుటుంబంపై సింపతీ కూడా కొద్దివరకు పనిచేసింది. ఓడినా, గెలిచినా నంద్యాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా. వారి సమస్యల పరిష్కారమే ధ్యేయం.

– శిల్పా మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

అభివృద్ధి పనులు కొనసాగిస్తాం

నంద్యాలలో అభివృద్ధి పనులు కొనసాగిస్తాం. భూమా నాగిరెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి నన్ను గెలిపించారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు నా విజయానికి కృషి చేశారు. అందరికీ కృతజ్ఞతలు.

– భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ అభ్యర్థి

- నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం
- 27,466 ఓట్ల మెజారిటీతో నెగ్గిన భూమా బ్రహ్మానందరెడ్డి
- పోస్టల్ బ్యాలెట్‌కు స్పందన కరువు
- 'నోటా'కు నాల్గో స్థానం



భూమా బ్రహ్మానందరెడ్డిని అభినందిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు (అర్బన్)/ నంద్యాల :

నంద్యాల ఉప ఎన్నికలో ప్రలోభాలదే పైచేయి అయ్యింది. డబ్బు పంపిణీతో పాటు అధికార దుర్వినియోగం, బెదిరింపులు, అభివృద్ధి ఆగిపోతుందన్న ప్రచారం..ఇలా పలు అంశాలు అధికార పార్టీ విజయానికి దోహదపడ్డాయి. ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తన సమీప ప్రత్యర్థి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై 27,466 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. ఉప ఎన్నిక నోటిఫికేషన్ మొదలుకుని పోలింగ్ వరకు సర్వత్రా ఉత్కంఠ, ఆసక్తి కొనసాగిన విషయం విదితమే. ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి ప్రధానంగా పోటీ పడ్డారు. కాంగ్రెస్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నా వారికి కనీస స్థాయిలో కూడా ఓట్లు లభించలేదు. ఎన్నిక ప్రక్రియలో భాగంగా ఈ నెల 23న పోలింగ్ నిర్వహించగా, సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు

మిగతా 2 లో

సాగు ప్రశ్నార్థకమే!

- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల ఇప్పట్లో లేనట్టే
- శ్రీశైలం నీటి మట్టం మరో 70.7 అడుగులు పెరిగితేనే ఆశలు
- రెండు పంటలను కోల్పోనున్న ఆయకట్టు రైతులు

11 లో

- పంటలపై పురుగులు, తెగుళ్ల దాడి
- ఎడతెరిపి లేని వర్షాలే కారణం
- పసుపు పచ్చగా మారిన వేరుశనగ
- పత్తిలో తీవ్రమైన 'గులాబీ' బెడద
- రైతులకు సలహాలు, సూచనలు కరువు
- పెస్టిసైడ్స్ డీలర్లకు కాసుల పంట

పీల్చిపిప్పి చేస్తున్నాయ్!

కర్నూలు (అగ్రికల్చర్) :

పంటలపై పురుగులు, తెగుళ్లు దండెత్తాయి. ఈ నెల మొదటి నుంచి వర్షాలు పడుతుండటం, పంటలు నీట మునగడం, తేమ ఆరకపోవడం, రోజూ ఆకాశం మేఘావృతం అవుతుండటంతో పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరిగింది. వీటి నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 6.36 లక్షల హెక్టార్లు. ఇప్పటి వరకు దాదాపు 4.53 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఇవి నెల నుంచి 80 రోజుల దశలో ఉన్నాయి. ఈ నెల ఒకటి నుంచి వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పాటు వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని మండలాల్లో

మిగతా 2 లో



కృష్ణగిరి మండలం మన్నెకుంట సమీపంలో నీటమునిగిన పత్తి పంట



కౌంటింగ్ కేంద్రం వద్ద సాయుధ పోలీసుల మోహరింపు



కౌంటింగ్ వివరాలు వెల్లడిస్తున్న రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్



కౌంటింగ్ కేంద్రం వద్ద డ్రోన్ కెమెరాతో బందోబస్తు పర్యవేక్షణ

ప్రలోభాలదే పైచేయి

▶ మొదటి పేజీ తరువాయి

నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,18,858 మంది ఓటర్లు ఉండగా, 1,73,187 ఓట్లు పోలయ్యాయి. ఇందులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డికి 97,076 ఓట్లు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి 69,610 ఓట్లు లభించాయి. దీంతో బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపును మొత్తం 19 రౌండ్లుగా చేపట్టారు. మొదటి రౌండ్ నుంచి 15వ రౌండ్ వరకు తెలుగుదేశం పార్టీ ఆధిక్యంలో కొనసాగగా.. 16వ రౌండ్‌లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 654 ఓట్లు అధికంగా వచ్చాయి. మిగిలిన 17, 18, 19 రౌండ్లలో కూడా టీడీపీ ఆధిక్యత చాటుకుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు కేవలం 1,382 ఓట్లు రావడం గమనార్హం. 'నోటా'కు ఏకంగా 1,231 ఓట్లు లభించడంతో నాల్గో స్థానంలో నిలిచింది. మిగిలిన అభ్యర్థుల్లో అబ్దుల్‌సత్తార్‌కు 338, భవనాశి పుల్లయ్య 154, రాఘవేంద్ర 75, రావు సుబ్రమణ్యం 94, వల్లిగట్ల రెడ్డప్ప 108, మహబూబ్ బాషా 400, కాంతారెడ్డి 234, గురువయ్య 122, నరసింహులు మాదిగ 802, బాలసుబ్బయ్య 289, ముద్దం నాగ నవీన్ 789, రఘునాథరెడ్డి 483 ఓట్లు సాధించరారు. నంద్యాల పట్టణంతో పాటు నంద్యాల మండలంలోని గ్రామాల్లో టీడీపీ భారీ మెజార్టీ సాధించింది. గోస్పాడు మండలంలో మాత్రం ఆ పార్టీకి 800 మెజార్టీ వచ్చింది.





కౌంటింగ్ కేంద్రం నుంచి వస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి

పోస్టల్ బ్యాలెట్‌కు స్పందన కరువు

ఎన్నికల అధికారులు మొత్తం 250 మందికి పోస్టల్ బ్యాలెట్లను పంపారు. ఇందులో చిరునామాలు సక్రమంగా లేని కారణంగా 39 పోస్టల్ బ్యాలెట్లు తిరిగి వచ్చాయి. మిగిలిన 211 పోస్టల్ బ్యాలెట్లను సంబంధిత ఉద్యోగులు ఉపయోగించుకోలేదని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

అభివృద్ధి ఆగుతుందని..

ఉప ఎన్నిక నేపథ్యంలో టీడీపీ ప్రభుత్వం నంద్యాలలో ఆగమేఘాలపై అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. హడావుడిగా రోడ్ల విస్తరణ ప్రారంభించడంతో పాటు పలు పనులకు శంకుస్థాపనలు చేసింది. మొత్తమ్మీద రూ.1,500 కోట్ల వరకు అభివృద్ధి పనులకు మంజూరు చేస్తూ జీవోలు విడుదల చేసింది. ఉప ఎన్నికలో టీడీపీ గెలవకపోతే ఈ పనులన్నీ ఆగిపోతాయని, రోడ్ల విస్తరణ బాధితులకు పరిహారం కూడా రాదని.. ఇలా పలువిధాలుగా ప్రచారం సాగించారు. అలాగే పింఛన్లు, రేషన్ నిలిపిపోతాయని లబ్ధిదారులను బెదిరించారు. భారీగా డబ్బుతో పాటు చీరలు, ముక్కుపుడకలు పంపిణీ చేశారు. ప్రత్యర్థి పార్టీ నాయకులు, మద్దతుదారులపై పోలీసులను ఉసిగొల్పారు. ఈ విధంగా ప్రలోభపెట్టి, భయపెట్టి, దౌర్జన్యాలు చేసి అధికార పార్టీ గెలిచిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రౌండ్ల వారీగా లభించిన ఓట్ల వివరాలు

రౌండు	టీడీపీ	వైఎస్సార్‌సీపీ	మెజార్టీ
1	5,477	4.279	1,198
2	5,162	3,400	1,762
3	6,640	3,553	3,087
4	6,465	2,859	3,606
5	6,975	3,563	3,412
6	6,161	2,829	3,332
7	4,859	4,312	547
8	4,436	4,088	348
9	4,309	3,430	879
10	4,642	3,156	1,486
11	4,226	3,622	604
12	5,629	4,359	1,270
13	5,690	4,235	1,455
14	5,172	4,185	987
15	6,049	3,760	2,289
16	4,663	5,317	654 (వైఎస్సార్‌సీపీ మెజార్టీ)
17	5,133	4,148	985
18	4,467	3,961	506
19	921	554	367
మొత్తం	97,076	69,610	27,466

'ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

నందికొట్కూరు: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి. షడ్రక్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయం వద్ద జీపుజాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడున్నరేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఈ నెల 30, 31న అన్ని మండలాల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు. సెప్టెంబర్ 8న కలెక్టరేట్ వద్ద మహా ధర్నా చేస్తునట్లు చెప్పారు. సీపీఎం డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తొలగిన ఎన్నికల కోడ్

– ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు

కర్నూలు(అగ్రికల్చర్) : నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో జులై నెల చివరి వారం నుంచి జిల్లా వ్యాప్తంగా అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎన్నికల కమిషన్ విరమించుకుంది. సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపుతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయింది. దీంతో ఎన్నికల కమిషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తిగా ఎత్తివేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కోడ్‌ను ఎత్తివేయడంతో ఇక జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం దృష్టి సారించనుంది.


పీల్చి పిప్పి చేస్తున్నాయ్!

▶ మొదటి పేజీ తరువాయి

భారీ వర్షాలు కురిశాయి. దాదాపు అన్ని మండలాల్లో వర్షాలు పడ్డాయి. వేలాది హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. మిగిలిన పంటలు నీట మునగకపోయినప్పటికీ పంట పొలాల్లో తేమ మాత్రం ఆరలేదు. దీనివల్ల పంటలకు పురుగులు, తెగుళ్ల ఆశిస్తున్నాయి. వేరుశనగ, కంది, పత్తి, ఉల్లి, మిరప, మొక్కజొన్న తదితర పంటల్లో వేరుకుళ్ల వ్యాప్తి చెంది తీవ్రంగా నష్టపరుస్తోంది. అధిక వర్షాల వల్లనే వేరుకుళ్ల బారిన పడినట్లు అధికారులు చెబుతున్నారు. ఆగస్టు సాధారణ వర్షపాతం 135 మిల్లీమీటర్లు (మి.మీ) ఉండగా.. ఇప్పటికే 169.7 మి.మీ నమోదైంది. అంటే 26 శాతం అధిక వర్షపాతం నమోదు కావడంతో తెగుళ్ల, పురుగుల బెడద పెరగడానికి కారణమవుతోంది. అంతేగాక కలుపు సమస్య కూడా పెరుగుతోంది.

పత్తిలో గులాబీ రంగు పురుగులు

ఇప్పటి వరకు పత్తి 2,18,424 హెక్టార్లలో సాగు చేశారు. పంట పొలాల్లో తేమ శాతం ఎక్కువ కావడంతో గులాబీ రంగు పురుగు తీవ్రమవుతోంది. ముందుగా వేసిన పంట పూత, కాయదశకు చేరుకుంటోంది. దీనికి గులాబీ రంగు పురుగు ఆశించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పురుగు 2015లోనూ పత్తి రైతులను నట్టేట ముంచింది. 2016లో మాత్రం కొంత వరకు తీవ్రత తగ్గింది. ఈసారి మళ్లీ ప్రబలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. అలాగే వేలాది ఎకరాల్లో



పసుపు పచ్చగా మారుతున్న వేరుశనగ

పంట నీట మునగడంతో వేరుకుళ్ల పెను సమస్యగా మారింది. దీనికి తోడు లద్దె పురుగుల బెడద కూడా ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మెగ్నీషియం లోపం ఏర్పడటంతో పంట ఎదుగూ బొదుగు లేకుండా పోయింది. కంది, ఆముదం, ఉల్లి, మిరప, మొక్కజొన్న, మినుము తదితర పంటల్లోనూ వేరుకుళ్ల సమస్య ఎక్కువగా ఉంది. మిరపలో పైముడత తెగులు కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎర్ర నేలలతో పోలిస్తే నల్లరేగడి నేలల్లో పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. జిల్లాలో ఈసారి 76,215 హెక్టార్లలో వేరుశనగ వేశారు. వర్షాల వల్ల నత్రజని కొట్టుకుపోవడం, ఇనుపధాతు లోపం ఏర్పడటంతో పంట పసుపు పచ్చగా మారింది. ఫలితంగా ఎదుగుదల లోపిస్తోంది.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అధిక వర్షాలకు నీటమునగడం, తేమ ఆరకపోవడంతో పంటల్లో సమస్యలు పెరిగాయి. ఇది రైతులకు ఆర్థిక నష్టాన్ని కలుగజేస్తున్నాయి. అయితే.. తగిన చర్యలు తీసుకుంటే పంటలను కాపాడుకోవచ్చు. నీట మునిగిన వెంటనే ఆ నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలి. వేరుకుళ్ల నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. వర్షాలు కొంత తెరిపిస్తే ఎకరాకు పైపాటుగా 10 నుంచి 15 కిలోల యూరియా చల్లాలి. ఉష్ణోగ్రతలు పెరిగితే సమస్యలు తగ్గుతాయి. పత్తిలో గులాబీ రంగు పురుగు తీవ్రం కాకుండా వేపనూనె 5 ఎం.ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే గుడ్డు దశలోనే నివారించుకోవచ్చు.

– నరసింహుడు, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి

సలహాలు ఇచ్చే వారేరీ?!

పంటలను పురుగులు, తెగుళ్ల నాశనం చేస్తున్నా రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చే వారు కరువయ్యారు. దీంతో వారు పెస్టిసైడ్స్ డీలర్లను ఆశ్రయించి వారిచ్చిన మందులు వాడుతూ నష్టపోతున్నారు. దాదాపు 80 శాతం మంది రైతులు డీలర్లు సూచించిన వాటినే వాడుతుండడం గమనార్హం. అవి పనిచేయడం లేదని, తెగులు తీవ్రత మరింత పెరిగిందని పురుగుమందు డీలర్ దగ్గరకు వెళితే.. 'ఈ మందు వాడు.. బాగా పనిచేస్తుంది' అంటూ మరొకటి కట్టబెడుతున్నారు. ఇలా పురుగు మందు వ్యాపారుల కాసుల పంట పండుతుండగా.. రైతులకు మాత్రం పెట్టుబడి వ్యయం రెట్టింపవుతోంది.

- యథేచ్ఛగా ఎర్రమట్టి అక్రమ రవాణా
- ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు
- చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు



కోసిగి తిమ్మప్ప కొండపై జరిపిన తవ్వకాలు

ఎర్రమట్టి.. తినమరిగి



మంత్రాలయం మోహినీ పురంలో తరిగిన గట్టు

మంత్రాలయం :

ఎర్రమట్టి గుట్టలు, కొండలు కళ్లెదుటే కరిగిపోతున్నాయి. అక్రమార్కులు ఎర్రమట్టి తినమరి ప్రభుత్వ భూములను ఆదాయ వనరుగా మార్చుకున్నారు. అడ్డుకోవాల్సిన మైనింగ్ అధికారులు పట్టనట్లు వ్యవహరించడం, స్థానిక రెవెన్యూ అధికారులు చూడనట్లుగా ఉండటంతో ప్రకృతి సంపదకు రక్షణ లేకుండా పోయింది. మరో వైపు ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. రాజకీయ అండదండలతో మట్టి వ్యాపారం మూడు తవ్వకాలు, ఆరు ట్రిప్పులుగా కొనసాగుతోంది. మంత్రాలయం నియోజకవర్గంలో అతి తక్కువ విస్తీర్ణంలో ఎర్రమట్టి ప్రాంతాలు ఉన్నాయి. మంత్రాలయంలో చెట్నెహళ్లి, మోహినీపురం గుట్టలు, మంత్రాలయం వేద గురుకుల యూనివర్సిటీని ఆనుకొని ఉన్న ఎర్రమట్టి గుట్టల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నాయి. దాదాపు మూడు ఎకరాల విస్తీర్ణంలో తవ్వకాలు చేపట్టారు. కోసిగి మండలం తిమ్మప్ప కొండ, బసవన్న కొండ, భూగేని చెరువు, నేల కోసిగి సమీపంలోని దుద్దీ రిజార్వాయర్, వందగల్ కొండ, సజ్జలగుడ్డ వంక, పల్లెపాడు గట్టు, చింతకుంట ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. కౌతాళం మండలం ఎరిగేర ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టారు. పెద్దకడబూరు మండలం బసలదొడ్డి, కల్లుకుంట, ముచ్చగిరి, రాగిమాన్‌దొడ్డి, హనుమాపురం కొండల్లో భారీ ఎత్తున కొండలను కొల్లగొట్టారు. రాగిమాన్‌దొడ్డి కొండ సగానికి పైగా స్వరూపం కోల్పోయింది. కొండలు, గట్టులపై ఉన్న వృక్ష సంపద సైతం కనుమరుగవుతొంది. వాల్టా చట్టం ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆచరణ కొరవడింది.

ప్రకృతి సంపదను కాపాడాలి:



కొండలు, గుట్టలు, చెట్లు కనుమరుగైతే వర్షాభావం ఏర్పడుతుందని చెబుతున్నా అధికారులు ఎర్రమట్టి తవ్వకాలను అడ్డుకోలేక పోతున్నారు. ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రతి అధికారి కృషి చేయాలి. లేదంటే భవిషత్‌లో ప్రకృతి పరంగా మానవాలి ఎంతో నష్టం చవి చూడాల్సి వస్తుంది.

బొగ్గుల తిక్కన్న, వైఎస్సార్ సీపీ నాయకుడు, పెద్దకడబూరు

నిఘా పెంచాలి:



ఉన్నతాధికారుల అండదండలతో బడా కాంట్రాక్టర్లు ఎర్రమట్టి కొండలను కొల్లగొడుతున్నారు. చట్టం అందిరి విషయాల్లో ఒకే రకంగా పనిచేయాలి. రాజకీయ పలుకుబడి ఉందని కొండల్నే కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం, ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతున్నారు.అధికారులు నిఘా పెంచి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలి.

ఆనందరాజు కేవీపీఎస్ మండల కార్యదర్శి, పెద్దకడబూరు

అధికారులే అండ:

లక్షల క్యూబిక్ మీటర్ల ఎర్రమట్టి అక్రమ దారిలో తరలిపోతున్నా అడ్డుకునే వారు కరువయ్యారు.ఎమ్మిగనూరు పట్టణం, ప్రభుత్వ పనుల కాంట్రాక్టర్లు రాజకీయ అండతో మట్టితో కాసులు కురిపించుకుంటున్నారు. ఇప్పటికే కొండలు, గట్లు, ప్రభుత్వ భూములు స్వరూపాలు కోల్పోయాయి. ఇంతలా మట్టి తరలిపోతున్నా, ప్రకృతి సంపద తరిగిపోతున్నా పట్టించుకునే నాథుడు లేడు. ముఖ్యంగా మైన్స్ అండ్ జియాలజీ అధికారులు జిల్లా కేంద్రాలకే పరిమితం కావడం, స్థానిక రెవెన్యూ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో అక్రమార్కులకు అడ్డూఅదుపు లేకుండా పోయింది.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మృతి



నీలూరి బాలచౌడయ్య (ఫైల్)

పత్తికొండ టౌన్: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత నీలూరి బాలచౌడయ్య (56) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. స్థానిక మండల పరిషత్ (మద్రాోపేట బాలికలు) ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీ టీచరుగా పనిచేస్తున్న నీలూరి బాలచౌడయ్య 2010లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయదినోత్సవం రోజున అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డు అందుకున్నారు. ఈయన పలు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవారు. ఆయన మృతి వార్తను తెలుసుకుని పలువురు స్థానిక చౌడమ్మవీధిలోని వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. కేడీసీసీ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ, కుర్ణిసంఘం అధ్యక్షుడు దేవి రామలింగప్ప, ఎంఈఓ కబీర్, ఎస్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు కుంపటి నారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పరామర్శించారు. నీలూరి బాలచౌడయ్యకు భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులపై చర్యలు దారుణం



నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): హక్కుల కోసం పోరాడుతున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులపై యాజమాన్యం చర్యలు తీసుకోవడం దారుణమని ఆయా సంఘాల నేతలు అన్నారు. ప్రామాణిక వేతనాలు కావాలని, వేతన సవరణ చేయాలని కోరుతూ ఆందోళన చేస్తే భారత్ సంచార్ నిగమ్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సెబాస్టియన్, ఆల్ ఇండియా గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అండ్ టెలికాం ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవిశీల్ వర్మలపై చార్జిషీట్ దాఖలు చేయడం తగదన్నారు. బీఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ తీసుకున్న ఈ చర్యకు నిరసనగా సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో స్థానిక సుంకేసుల రోడ్డులోని జీఎం కార్యాలయ ఆవరణలో బీఎస్ఎన్ఎల్ సంఘాలు, అసోసియేషన్ల నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. చార్జిషీట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఆయా సంఘాల నేతలు బి.భాస్కర్‌రావు, మురళీకృష్ణ, శ్రీనివాసులు, ఇమానుయేల్‌బాబు, విజయభాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, రాందాస్, రమణ, ఎం.యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో వృద్ధుడి ఆత్మహత్య



మంత్రాలయం: మంత్రాలయం రాధాకృష్ణ లాడ్జిలో ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈనెల 18వ తేదీన లాడ్జిలో 103 గదిని అద్దెకు తీసుకున్న ఇతను తన పేరు ఉదయ్‌కుమార్ రెడ్డి, నెల్లూరు పట్టణ వాసిగా చిరునామా చెప్పారు. సోమవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో గదిలో నుంచి పురుగు మందు వాసన వస్తుండటంతో సిబ్బంది వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. కూల్‌డ్రింక్‌లో పురుగు మందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు విచారణ చేపట్టగా అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ పగిలిపోయి ఉండటం, సిమ్ ముక్కలు చేసి ఉండటంతో మృతుడి చిరునామాను గుర్తించలేకపోయారు. దీంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఆచూకీ గుర్తించేందుకు పోలీసులు ప్రయత్ని స్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని ఆసుపత్రికి తరలించా రు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి వయస్సు దాదాపు 62 ఏళ్లు ఉండి, తెల్లని చొక్కా, గళ్ల లుంగీ ధరించాడు.

డీసీఓను సస్పెండ్ చేయాలి



మాట్లాడుతున్న బాలసుందరం

కర్నూలు (అర్బన్): ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్‌లో సీఈఓ షకీలా, డైరెక్టర్లు అనర్హులని తెలిసినా కూడా వారిని అందలం ఎక్కించిన జిల్లా సహకార అధికారి సుబ్బారావును వెంటనే సస్పెండ్ చేయాలని విచారణ కమిటీ సభ్యుడు బాలసుందరం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘం ద్వారా అనేకమంది పొదుపు చేస్తూ రుణాలు పొంది జీవనం గడుపుతున్నారని చెప్పారు. షకీలా కుటుంబ సభ్యులే ఈ సంఘంలో పదవుల్లో ఉండటం చట్టపరంగా నిబంధనలకు వ్యతిరేకమన్నారు. 2015లో అప్పటి సీఈఓ చాంద్ బాషాను ఎలాంటి కారణాలు చూపకుండా సస్పెండ్ చేయడం వల్ల సంఘం కష్టాల్లో పడిందన్నారు. సహకార సంఘంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిగితే తప్ప వాస్తవాలు వెలుగులోకి రావన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు వేల్పుల జ్యోతి, కొమ్ముపాలెం శ్రీనివాస్, త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరించాలి



గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజన సమాఖ్య, సీపీఐ నాయకులు

కర్నూలు (న్యూసిటీ): గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె. రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదురుగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గోవిందు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ 500 జనాభా ఉన్న గూడేలను పంచాయతీలుగా మార్చాలన్నారు. ఎస్టీ కార్పొరేషన్, ఐటీడీఏ ద్వారా బ్యాంకులతో సంబంధం లేకుండా సొంత పూచికత్తుపై రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్టీ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. భీమలింగప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం బడ్జెట్‌లో 6.6 శాతం నిధులు ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినా అమలు కావడం లేదని ఆరోపించారు. జిల్లాలో బోగస్ ఎస్టీలుగా ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై అట్రాసిటీ కేసులు పెట్టాలన్నారు. ధర్నాలో సీపీఐ నగర కార్యదర్శి ఎస్. ఎన్. రసూల్. ఎఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహార్ మణిక్యం, సీపీఐ జిల్లా నాయకుడు రాఘురామమూర్తి, ఎఐఎస్ఎఫ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'కట్టమంచి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి'



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు

కర్నూలు సిటీ: కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్ గుర్తింపును ప్రభుత్వం రద్దు చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పాఠశాల విద్యార్థిని ప్రీతిబాయి మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సోమవారం విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు దిన్నెదేవరపాడు దగ్గర ఉన్న కట్టమంచి స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఉన్న మహాత్మగాంధీ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. జేఏసీ నాయకులు చంద్రప్ప, రఘు, ఆనంద్, శ్రీరాములు, ఓబులేష్, రాజు, గోపి, వెంకటేష్, రామరాజు, మహిళ సంఘాల నాయకులు పట్నం రాజేశ్వరి, వేల్పుల జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని మృతికి కారణమైె వారిని అరెస్ట్ చేయాలని ఈ నెల 19వ తేదీ నుంచి ఆందోళనలు చేస్తున్నా ఇంత వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదన్నారు. విచారణ పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ సంస్కృతి | మంగళ రైల్వే | బుధ ప్రజావసరాలు | గురు మనకోసం | శుక్ర లైఫ్ స్టైల్ | శని షాపింగ్ | ఆది రవాణా

కర్నూలు రైల్వే సమాచారం

కర్నూలు మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల వివరాలు...

డోన్ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17603	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–యశ్వంతపూర్)	00.50	00.52
19301	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(ఇండోర్–యశ్వంతపూర్) మంగళవారం	02.23	02.25
15023	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(గోరఖ్‌పూర్–యశ్వంత్‌పూర్) గురువారం	02.23	02.25
12976	మైసూర్ ఎక్స్‌ప్రెస్(జైపూర్–మైసూర్)బుధ, శుక్ర వారాలు	03.41	03.43
12252	వైనగంగ ఎక్స్‌ప్రెస్(కోర్బా–యశ్వంత్‌పూర్) సోమ, శుక్ర వారాలు	05.45	05.47
12194	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(జబల్‌పూర్–యశ్వంత్‌పూర్) ఆదివారం	05.45	05.47
16004	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (నాగర్‌సోల్–చెన్నై సెంట్రల్) మంగళవారం	05.45	05.47
22684	లక్నో ఎక్స్‌ప్రెస్ (లక్నో–యశ్వంతపూర్) శనివారం	07.03	07.05
57467	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	08.10
57623	ప్యాసింజర్ (కాచిగూడ–గుంటూరు)	09.55	10.00
17615	మధురై ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మధురై) శనివారం	10.14	10.16
17606	మంగళూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మంగళూర్) మంగళ, శుక్రవారాలు	10.14	10.16
22120	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (కాచిగూడ– తిరుపతి) బుధ, శనివారాలు	11.00	11.02
12650	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్ (నిజాముద్దీన్–యశ్వంతపూర్) ఆది, సోమ, మంగళ, బుధ, శుక్ర	11.05	11.07
17023	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్–కర్నూలు)	12.30	–
12708	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–తిరుపతి)సోమ, గురు, శనివారాలు	13.34	13.36
57425	ప్యాసింజర్ (కాచిగూడ–గుంతకల్)	15.33	15.35
12648	కొంగు ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–కోయంబత్తూర్) గురువారం	16.08	16.10
77696	ప్యాసింజరు (కర్నూలు సిటీ–నంద్యాల) ఆది, సోమ, గురు, శుక్ర, శనివారాలు	–	17.30
16570	యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–యశ్వంతపూర్) మంగళ, గురు, శనివారాలు	18.30	18.32
57469	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	18.50
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–నాగర్‌కోయిల్) బుధవారం	19.33	19.35
17652	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–చెన్నై)	20.08	20.10
57305	ప్యాసింజర్(కాచిగూడ–గుంటూరు)	20.28	20.30
17223	హంద్రీ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాదు–కర్నూలు సిటీ)	21.35	–
16734	రామేశ్వరం ఎక్స్‌ప్రెస్(ఓఖా–రామేశ్వరం) బుధవారం	21.50	21.52
12766	తిరుపతి ఎక్స్‌ప్రెస్(అమరావతి–తిరుపతి) సోమ, గురువారాలు	21.50	21.52
12770	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(సికింద్రాబాద్–తిరుపతి) మంగళ, శుక్రవారాలు	21.50	21.52
12785	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–బెంగుళూరు సిటీ)	22.38	22.40
57435	ప్యాసింజర్(కాచిగూడ–కర్నూలు)	23.45	–
12797	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–చిత్తూరు)	23.46	23.48

హైదరాబాదు వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17604	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కాచిగూడ)	00.37	00.39
12786	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు సిటీ–కాచిగూడ)	01.38	01.40
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్(చిత్తూరు– కాచిగూడ)	02.06	02.08
17651	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(చెనై ఎగ్మోర్–కాచిగూడ)	03.33	03.35
57306	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	03.55	03.57
12649	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్(యశ్వంతపూర్–నిజాముద్దిన్) ఆది, సోమ, మంగళ, గురు, శని	04.25	04.27
17224	హంద్రీ ఎక్స్‌ప్రెస్(కర్నూలు సిటీ–సికింద్రాబాదు)	–	05.30
15024	గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–గోరఖ్‌పూర్) శుక్రవారం	06.33	06.35
12647	కొంగు ఎక్స్‌ప్రెస్(కోయంబత్తూర్–నిజామొద్దీన్) సోమవారం	06.33	06.35
12251	వైనగంగ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కోర్బా)బుధ, శని వారాలు	06.33	06.35
22683	లక్నో ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–లక్నో) మంగళవారం	06.33	06.35
57436	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–కాచిగూడ)	–	07.05
57570	ప్యాసింజరు (గుంతకల్లు – కర్నూలు సిటీ)	07.30	–
57426	ప్యాసింజర్(గుంతకల్–కాచిగూడ)	08.38	08.40
17616	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(మధురై–కాచిగూడ) సోమవారం	09.23	09.25
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(నాగర్‌కోయిల్–కాచిగూడ) బుధవారం	09.23	09.25
77695	ప్యాసింజరు (నంద్యాల–కర్నూలు సిటీ) ఆది, సోమ, మంగళ, శుక్ర, శనివారాలు	10.20	–
22119	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (తిరుపతి– కాచిగూడ) గురు, ఆదివారాలు	13.02	13.04
12707	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి–నిజామొద్దీన్)సోమ,బుధ,శుక్ర వారాలు	13.02	13.04
17024	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (కర్నూలు సిటీ– సికింద్రాబాద్)	–	15.00
57624	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	15.30	15.35
57468	ప్యాసింజర్(డోన్–కర్నూలు సిటీ)	18.30	–
16003	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (చెన్నై సెంట్రల్–నాగర్‌సోల్ (షిరిడీ) ఆదివారం	19.09	19.10
16733	ఓఖా ఎక్స్‌ప్రెస్(రామేశ్వరం–ఓఖా) శనివారం	19.09	19.10
19302	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–ఇండోర్)మంగళవారం	21.52	21.54
12975	జైపూర్ ఎక్స్‌ప్రెస్(మైసూర్–జైపూర్)గురు, శనివారము	21.52	21.54
17605	మంగళూరు ఎక్స్‌ప్రెస్(మంగళూరు–కాచిగూడ) గురు, ఆదివారం	22.30	22.32
16567	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(యశ్వంగపూర్–కాచిగూడ) సోమ, బుధ, శుక్రవారాలు	22.30	22.32
12765	అమరావతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి– అమరావతి)మంగళ, శనివారాలు	23.50	23.52
12769	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(తిరుపతి–సికింద్రాబాద్) శుక్ర, సోమవారాలు	23.50	23.52
12193	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–జబల్‌పూర్) ఆదివారం	23.50	23.52

రైళ్ల రిజర్వేషన్ సమాచారం వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 139/1345.రైల్వే లకు సంబంధించిన పూర్తి సమాచారానికి www.indianrailways.com, www.southcentralrailway.com వెబ్‌సైట్లను చూడండి. **రైల్వే ఎంక్వైరీ – 08518–220110.** **ఇ–టిక్కెట్ పొందడం ఇలా..** రైల్వే వెబ్‌సైట్ http://www.irctc.co.in ను ఓపెన్‌చేయండి. • పేరు, పాస్‌వర్డ్, ఎంటర్‌చేసి లాగిన్ అవ్వండి. • అప్లికేషన్‌లో మరోసారి పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి పూర్తి అడ్రస్‌తో సబ్‌మిట్ అన్న చోట క్లిక్ చేయండి. • 'ప్లాన్ మై ట్రావెల్ అండ్ టిక్కెట్స్' కాలమ్‌ను పూర్తి చే యండి. ఈ కాలమ్ లో రూట్స్, ట్రైన్, బెర్తు, టిక్కెట్ ధర తెలుసుకొని పూర్తి చేయాలి. • టిక్కెట్‌కు డబ్బులు చెల్లించడానికి మేకింగ్ పేమెంట్ వద్ద క్లిక్ చేయాలి. • మీ డెబిట్ కార్డు ఉన్న బ్యాంక్ కాలమ్‌ను క్లిక్ చేసి టిక్కెట్ బుక్ చేసుకోండి. •ఇ–టిక్కెట్ బుక్ చేసే వారు రూ.20 యూజర్ ఛార్జీ చెల్లించాలి. • ఇ–టిక్కెట్ బుకింగ్‌కు ఫోటో ఐడెంటిటీ కార్డు వివరాలు తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	చంద్రశేఖర్
14	జనరల్ సర్జరీ	మోహన్‌లాల్‌నాయక్
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	ఇందిర
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రమాదేవి
27	చెవి, ముక్కు,గొంతు(ఈఎన్‌టీ)	భానుమూర్తి
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాదులు)	శ్రీనివాసులు
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	ఎండోక్రైనాలజి(థైరాయిడ్,షుగర్)	పి. శ్రీనివాసులు
11.	కార్డియాలజి(గుండెజబ్బులు)	పి. చంద్రశేఖర్
24.	పీడియాట్రిక్ సర్జరీ(చిన్నపిల్లల శస్త్రచికిత్సలు)	వీరాస్వామి
26.	యురాలజి(మూత్రాశయవ్యాదులు)	సీతారామయ్య

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 3460	రూ. 3925
ఆముదం	రూ. 4182	రూ. 4182
పొద్దుతిరుగుడు	రూ.2981	రూ.2981
ఉల్లి	రూ. 790	రూ. 1900

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
పత్తి	రూ.3367	రూ.5639
వేరుశనగ	రూ.2530	రూ.4829
పొద్దుతిరుగుడు	రూ.2981	రూ.2981
ఆముదాలు	రూ.4132	రూ.4204

అదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు– ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు



మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధాన

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గరిష్టం కనిష్టం
30.2°/23.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్



2009 వ సంవత్సరంలో 9వ తరగతి చదివే ఓ విద్యార్థి జొహరాపురం కాజ్‌వే మీదుగా స్కూలుకు వెళ్తూ హంద్రీ నదిలో కొట్టుకుపోయారు. తర్వాత కూడా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. వీటికంతటికి ప్రధాన కారణం బ్రిడ్జి ఎత్తులో లేకపోవడం.. భారీ వర్షాలకు హంద్రీ పొంగినప్పడు వంతెన ఎక్కి నీరు ప్రవహిస్తుంది. కాజ్‌వే బ్రిడ్జి ఎత్తు పెంచితే సమస్య తీరుతుందని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని పాలకులు, అధికారులు పలుమార్లు ప్రకటించారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. దీంతో ప్రతి ఏటా వానాకాలంలో జొహరాపురం వాసులు ఈ బ్రిడ్జిపై భయం..భయంగా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి.

భయం..భయం!





తగ్గులో ఉన్న జొహరాపురం కాజ్‌వే (ఇన్‌సెట్) వంతెనకు ఇరువైపులా రక్షణగోడ లేని దృశ్యం

- తక్కువ ఎత్తులో జొహరాపురం హంద్రీ బ్రిడ్జి
- భారీ వర్షానికి నీట మునుగుతున్న వైనం
- గతంలో నీటిలో కొట్టుకోపోయిన ఓ విద్యార్థి
- రెయిలింగ్ కూడా ఏర్పాటు చేయని అధికారులు
- ప్రతిపాదనలకే పరిమితమైన వంతెన ఎత్తు పెంపు

జొహరాపురం (కర్నూలు, టౌన్): నగర శివారులో జొహరాపురం ఉంటుంది. నగరపాలక సంస్థ పరిధిలోకి వచ్చే ఈ కాలనీకి వెళ్లాలంటే రెండు మార్గాలు ఉన్నాయి. అందులో ఎక్కువ మంది పాతబస్తీ జమ్మి చెట్టు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ దారి ప్రధాన దారి కావడంతో నిత్యం పాదచారులు, వాహనాదారులు ఇటువైపే వస్తుంటారు.మధ్యలో హంద్రీ నది ప్రవహిస్తుండటంతో ఇక్కడ కాజ్ వే నిర్మించారు. చాలా ఏళ్ల క్రితం ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే కాజ్‌వే బ్రిడ్జి ఎక్కి వరద నీరు ప్రవహిస్తుంది. ఆ సమయంలో నీటి ఉద్ధృతిని అంచనా వేయకుండా వెళ్లితే నీటిలో కొట్టుకోపోవాల్సిందే. జొహరాపురానికి చెందిన ఒక విద్యార్థి అలా వెళ్లి ప్రాణాలు కోల్పోయాడు. కనీసం బ్రిడ్జి ఇరువైపులా రక్షణ గోడ (రెయిలింగ్) కూడా లేదు. దీంతో ప్రయాణ సమయంలో ఎవరైనా అదుపు తప్పినా, ఆదమరిచినా హంద్రీ నదిలో పడి పోవాల్సిందే.

బ్రిడ్జి ఎత్తు ప్రతిపాదనలకే పరిమితం

ఎప్పటికైనా జొహరాపురం ప్రజలకు హంద్రీ బ్రిడ్జి వల్ల ముప్పు ఉందని ఇరిగేషన్ అధికారులు ఆ బ్రిడ్జి ఎత్తు పెంపునకు చర్యలు చేపట్టారు. 3 మీటర్లు ఎత్తు పెంచేందుకు రూ. 29 కోట్లతో 2011లో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అనుమతి కోసం సెక్రటేరియట్‌కు ఫైల్ పంపారు. అయితే ఇప్పటి వరకు ఎక్కడి ఫైల్ అక్కడే ఉంది. ప్రభుత్వం వైపు నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ఏడేళ్లుగా సమస్య పరిష్కరం కాలేదు. బ్రిడ్జి ఎత్తు పెంచుతానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే కూడా దీనిపై దృష్టిసారించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలిన గాయాలతో మహిళ మృతి

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వన్‌టౌన్ పరిధిలోని బేకార్ కట్ట ప్రాంతంలో ఈనెల 24న కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్న ప్రత్యూష (25) అనే మహిళ సోమవారం మృతి చెందింది. కృష్ణగిరి మండలానికి చెందిన ఈమెకు బేకార్‌కట్ట ప్రాంతానికి చెందిన యువకుడితో వివాహమైంది. బావ దస్తగిరి, తోడికోడలు ఉషారాణి సూటిపోటి మాటలు వేధింపులతో విసిగిపోయిన ప్రత్యూష.. 24వ తేదీ కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమె కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతి చెందిందని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

బీడీ కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): బీడీ కార్మికుల సంక్షేమం ప్రభుత్వానికి పట్టడం లేదని ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ప్రస్తుతం గుర్తింపు కార్డులు లేకపోవడంతో వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. మరోవైపు యాజమాన్యాలు అగ్రిమెంట్ ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. సోమవారం కార్మిక, కర్షక భవన్‌లో ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్ యూనియన్ సమావేశం జరిగింది. అతిథిగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మల హాజరై మాట్లాడుతూ...కార్మికులు ఐక్యమత్యంతో ఉండి హక్కులను సాధించుకోవాలని చెప్పారు. అనంతరం బీడీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఇక్బాల్ హుస్సేన్, అబ్దుల్‌దేశాయ్‌లను ఎన్నుకున్నారు.

చక్రపాణి కుటుంబాన్ని ఆదుకోవాలి



విన్నపం

కర్నూలు సిటీ: అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న టీచర్ చక్రపాణి నంద్యాల ఉప ఎన్నికల్లో విధులు నిర్వహిస్తూ మృతిచెందాడని, ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సోమవారం డీఆర్వో గంగాధర్‌గౌడుకు ఫ్యాప్టో, జాక్టో నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు తిమ్మన్న, రామశేషయ్యలు మాట్లాడుతూ తరిగోపుల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న చక్రపాణి షుగర్ వ్యాధిగ్రస్తుడని, నంద్యాల ఉప ఎన్నికలకు వెళ్లనని చెప్పినా అధికారులు వినిపించుకోలేదన్నారు. ఎన్నికల విధుల్లో మరణించే వారికి ఇచ్చే పరిహారం, పూర్తి కాల పెన్షన్ బాధిత కుటుంబానికి ఇవ్వాలని కోరారు.

పెట్రోల్, డీజిల్ బంకులపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): కల్తీ పెట్రోల్, డీజిళ్లను విక్రయించే బంకులపై చర్యలు తీసుకోవాలని రక్షణ ఆటో అండ్ ఫోర్ వీలర్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యు.సుంకన్న, ఎస్. బాబుఖాన్ డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కల్తీ పెట్రో ఉత్పత్తులతో ఆటోలు, జీపులు, ఇతర వాహనాల మోటార్లు చెడిపోతున్నాయన్నారు. చాలా బంకుల్లో పెట్రోల్‌కు బదులు డీజిల్, కిరోసిన్లు కలుపుతున్నారన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

కర్నూలు(కొండారెడ్డిఫోర్టు):నగరంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణను ఇస్తున్నట్లు రెడ్డ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కోఆర్డినేటర్ జి.రేణుక ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసైనా వారు ఆధార్, రేషన్ కార్డుల తో పాటు రెండు పాస్ ఫొటోలు తీసుకొని స్పాట్ అడ్మిషన్ పొందవచ్చన్నారు.మరిన్ని వివరాలకు సెల్: 8977536367ను సంప్రదించవచ్చు.

తపాలా బీమా పాలసీపై ప్రత్యేక దృష్టి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): తపాలా బీమా పాలసీ (పీఎల్ఐ)తో పాటు గ్రామీణ తపాలా బీమా (ఆర్‌పీఎల్ఐ)పై ప్రత్యేక దృష్టి సారించాలని పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు ఉద్యోగులకు సూచించారు. స్థానిక రీజనల్ ట్రైనింగ్ సెంటర్‌లో పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ బిజినెస్ ప్రొక్యూర్‌మెంట్ అనే అంశంపై ఉద్యోగులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు పథకాలు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తాయనే భరోసా ప్రజల్లో ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు నాగానాయక్, స్వాతిమధురిమ, ఇన్‌స్పెక్టర్లు, జిల్లాలోని పోస్టల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కొంతలపాడులో 3న భజన పోటీలు

ఓర్వకల్లు: మండలంలోని ఎన్. కొంతలపాడు గ్రామంలో సెప్టెంబర్ 3 వతేదీన జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మద్దయ్య సోమవారం విలేకరులకు తెలిపారు. యాగంటీశ్వర స్వామి ఆరాధనోత్సవం సంధర్భంగా రాత్రి 9 గంటలకు పోటీలు జరుగుతాయన్నారు. గెలుపొందిన భజన బృందాలకు తొలి నాలుగు స్థానాలకు గాను వరుసగా రూ. 15 వేలు, రూ. 10 వేలు, రూ. 5 వేలు, రూ. 3 వేల చొప్పున బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల భజన కళాకారులు అదే రోజు ఉదయం 8 గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు 9440549372, 99518 00088 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

మిగితా వార్తలు 12లో

కర్నూలు | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

కర్నూలు సిటీ: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని డీఈఓ కార్యాలయం ఏడీ–1 సరోజాదేవి సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులన్నారు. పరీక్ష రుసుము జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ. 50 ఎస్‌బీఐలో చెల్లించాన్నారు. పూర్తి వివరాలకు www.bseap.orgని సంప్రదించాలన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం

కర్నూలు సిటీ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసే వరకు వివిధ రూపాల్లో పోరాటం చేస్తామని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి.వి.ఎస్ ప్రసాద్‌రెడ్డి, తిమ్మన్న సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎస్ రద్దు కోరుతూ నేడు కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న నిరహార దీక్షలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు మొదలయ్యే ఈ దీక్షకు ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

కర్నూలు(న్యూసిటీ): దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఏసీ డి. ఆనంద్ కు మార్ తెలిపారు. దేవాలయాలపై జీఎస్టీ పన్ను ఎంత చెల్లించాలనే దానిపై కమర్షియ ల్ ట్యాక్స్ ఆఫీసర్ వివరిస్తారన్నారు. సమావేశానికి కార్యనిర్వహణాధికారులందరూ హాజరుకావాలని ఆయన ప్రకటనలో కోరారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు సిటీ: స్థానిక బీక్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్‌లో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేసేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ కె.గాంధీ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇందుకు ఎంకామ్‌తో పాటు, టెక్నికల్ బోర్డు వారు నిర్వహించిన హయ్యర్‌గ్రేడ్‌లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 30 తేదీలోపు దరఖాస్తూ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 08518–232307 నంబర్‌కు సంప్రదించాలన్నారు.



ఇస్కాల ఎత్తిపోతల పథకం నిర్మించాల్సిన ఎస్‌ఆర్‌ఎంసీ ప్రాంతం ఇదే

- హామీకే పరిమితమైన ఇస్కాల ఎత్తిపోతల పథకం
- పట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం
- రైతుల్లో సన్నగిల్లుతున్న ఆశలు

ఒట్టిపోతలేనా!

పాములపాడు:

ఇస్కాల ఎత్తిపోతల పథకం కార్యరూపం దాల్చేలా లేదు. ప్రభుత్వం హామీ ఇచ్చి ఏళ్లు గడస్తున్నా ఇప్పటి వరకు అతీగతీ లేదు. దీంతో ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ ప్రాంత రైతాంగంలో ఆందోళన మొదలైంది. ఎత్తిపోతల..పాలకుల ఒట్టిమాటలేనే అనే అనుమానం వారిలో కలుగుతోంది.

ఈ మండలం ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. శ్రీశైలం రైట్ బ్రాంచ్ మెయిన్ కెనాల్ (ఎస్‌ఆర్‌ఎంసీ)పై ఇస్కాల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మిస్తే బీడు భూములు సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంది. దాదాపు 2,200 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే ప్రతి సారి ఎన్నికల ముందు పాలకులు హామీలు ఇవ్వడం తర్వాత పట్టించుకోకపోవడంతో ఎత్తిపోతల ప్రాజెక్టు ఈ ప్రాంతానికి కలగా మిగిలింది. గతంలో ప్రభుత్వానికి రూ.25కోట్ల అంచనాతో సంబంధిత శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. ఎస్‌ఆర్‌ఎంసీలో ప్రవహించే 44వేల క్యూసెక్కుల నీటిలో 30 క్యూసెక్కుల నీరు అవసరమని నివేదిక సైతం ఇచ్చారు. అయితే, ఇంత వరకు నీటి అనుమతికి క్లియరెన్స్ రాలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎత్తిపోతల పథకం వస్తే రెండు కార్లు పండుతాయి



మా గ్రామానికి ఎత్తిపోతల పథకం మంజూరైతే రెండు కార్ల పంటలు పండించుకోవచ్చు. నాకున్న 12 ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నాను. సాగు నీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

–నాగిరెడ్డి, రైతు

ఎన్నికల తర్వాత పట్టించుకోవడం లేదు



మా గ్రామానికి వచ్చినప్పుడు నాయకులు ఎత్తిపోల పథకం మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఇంతకు ముందు ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి, ఎంపీ ఎస్పీవైరెడ్డి మాట ఇచ్చి మరిచారు.

–శ్రీనివాసులు

ప్రతిపాదనలు పంపాం

ఇస్కాల ఎత్తిపోతల పథకం నిర్మాణం అంచనాలు సిద్ధం చేసి నీటిపారుదలశాఖకు ఇచ్చా. ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే పనులు చేస్తాం. ఇంత వరకు అలాంటి సమాచారం రాలేదు.

– శివకుమార్‌గౌడు, ఈఈ

సన్నగిల్లుతున్న ఆశలు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఇస్కాల గ్రామం సమీపంలో లింగాల, చెలిమిల్ల ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో పొలాలు సస్యశ్యామలంగా ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని టీడీపీ అధికారంలోకి వస్తే ఇస్కాల ఎత్తిపోతల పథకం చేపట్టి రెండుకార్ల పంటలకు నీరందిస్తామని ఆపార్టీ నేతలు హామీచ్చారు. నీటి పారుదలశాఖ మంత్రి దేవినేని ఉమా సైతం జిల్లాకు వచ్చినప్పుడు ఇదే విషయం చెప్పారు. అయితే, ఆచరణలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి పంపకం విభేదాలు, కృష్ణా బోర్డు నిబంధనల నేపథ్యంలో ఎత్తిపోతల పథకం మంజూరు కష్టమేనని కొందరు అధికారులు చెబుతున్నారు.

సీజనల్ వ్యాధులపై సమాచారం ఇవ్వండి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై. నరసింహులు

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై. నరసింహులు వైద్య సిబ్బందికి చెప్పారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఎంపీహెచ్‌ఓలు, హెల్త్‌సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మలేరియా, డెంగీ కేసులు అధికంగా కనిపిస్తున్నాయన్నారు. సీజనల్ వ్యాధుల కేసులు కనిపించిన వెంటనే జిల్లా కేంద్రానికి సమాచారం అందించాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సు ఉండే ప్రతి ఒక్కరికీ వేయించాలని ఆదేశించారు. హెచ్ఐఎంఐఎస్ రిపోర్ట్‌లను ఎప్పటికప్పుడు పంపించాలని సూచించారు. సమావేశంలో డీఐఓ డాక్టర్ వెంకటరమణ, మలేరియా అధికారి డేవిడ్‌రాజు, డెమో ఎర్రంరెడ్డి, ఎస్‌వో ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ పదోన్నతి పరీక్షల్లో ఫెయిలైన ఎస్సీ, ఎస్టీలకు సడలింపు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): బీఎస్ఎన్ఎల్ పదోన్నతి పరీక్షల్లో ఫెయిలైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రభుత్వం సడలింపు ఇచ్చినట్లు ఏఐబీడీపీఏ జిల్లా కార్యదర్శి ఎం.యాకోబ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. డిపార్టుమెంటల్ పరీక్షల్లో నెగ్గిన ఎస్సీ ఉద్యోగులకు 20 శాతం, ఎస్టీ ఉద్యోగులకు 15 శాతం మార్కులుంటే ఉత్తీర్ణులైనట్లుగా పరిగణనలోకి తీసుకుంటారన్నారు. బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్/ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ల పోరాట ఫలితమే ఈ నిర్ణయమని ఆయన వెల్లడించారు.

నాణ్యత ప్రమాణాలతోనే ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ

- ఎస్‌పీడీసీఎల్ డైరెక్టరు పి. పుల్లారెడ్డి
- ఇండోర్ స్టోర్స్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల పరిశీలన



టెక్నికల్ సిబ్బందితో కలిసి ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలిస్తున్న పుల్లారెడ్డి

కర్నూలు (రాజ్‌విహార్): సంస్థ నిబంధన ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించిన తయారు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లనే వాడుతున్నామని విద్యుత్‌శాఖ ఏపీ ఎస్‌పీడీసీఎల్ ప్రాజెక్ట్స్, టెక్నికల్ డైరెక్టరు పి.పుల్లారెడ్డి అన్నారు. ఇటీవలే వచ్చిన అభియోగాలు, ఆరోపణలపై సోమవారం స్థానిక విద్యుత్ భవన్ ఆవరణలోని ఇండోర్ స్టోర్స్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు తెరిచి అందులో వాడుతున్న పరికరాలు, నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లలో అల్యూమినీయం వైరు కాయిల్స్, 16కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైరు కాయిల్స్‌ను వినియోగించి తయారు చేస్తారన్నారు. అయితే 16కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్స్‌ల కాపర్ వైరు కాయిల్స్‌కు బదులుగా అల్యూమినియం వైరు కాయిల్స్ వాడుతున్నట్లు అభియోగాలొచ్చాయన్నారు. దీనిపై సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు హెచ్‌వై దొర ఇచ్చిన సూచనల మేరకు టెక్నికల్ సిబ్బందితో కలిసి కర్నూలుతో పాటు ఆయా సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లు తెరిచి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లలో అల్యూమినీయం వైర్లు లేవని, నిబంధన ప్రకారం ఉండాల్సిన కాపర్ వైరు కాయిల్సే ఉన్నాయని చెప్పారు. ఈ పరిశీలనలో కర్నూలు జోన్ చీఫ్ ఇంజనీరు ఎంపి. పీరయ్య, ఎస్ఈ జి. భార్గవ రాముడు, ప్రాజెక్ట్ జీఎం ఎన్. శ్రీనివాసులు, కన్‌స్ట్రక్షన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్స్ డీఈలు ఉమాపతి, రవికుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇక డీఎడ్ సులభం

- డీసెట్‌లో అర్హత మార్కుల తగ్గింపు
- ఓసీ, బీసీ అభ్యర్థులకు 35 శాతం మార్కులు వస్తే చాలు
- ఎస్సీ, ఎస్టీలు పరీక్ష రాయకపోయినా ప్రవేశం
- ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియంలో డీఎడ్
- ఉత్తర్వులు జారీ చేసిన పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి



ఛాత్రోపాధ్యాయులు

ఆళ్లగడ్డ: డీఎడ్ చదవడం ఇక సులభతరమైంది. ఇప్పటి వరకు ఈ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సెట్ (డీసెట్)లో వంద మార్కులకు ఓసీ, బీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధిస్తేనే అవకాశం కల్పించేవారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 35 శాతం మార్కులు వస్తే చాలు. దళిత, గిరిజన, వికలాంగ అభ్యర్థులకు అర్హత మార్కులతో సంబంధం లేదు. కన్వీనర్, యాజమాన్య కోటాలో సీట్ల భర్తీ కి డీసెట్ క్వాలీఫై కావాలన్న నిబంధనను పూర్తిగా సడలించారు. ప్రవేశ పరీక్ష క్వాలీఫై కాకున్నా.. పరీక్ష రాయకున్నా ఇంటర్ మార్కుల ప్రాతిపదికన ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ మార్కుల తగ్గింపు నిబంధన 2016 – 17, 2017– 18 విద్యా సంవత్సరాలకు వర్తిస్తుంది. ఈ మేరకు జీఓ నెంబర్ 30కి సవరణలు చేస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కార్యద ర్శి ఆధిత్యనాథ్‌దాస్ పదిరోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. ఇది లా ఉంటే ప్రైవేట్ డీఎడ్ కళాశాలలకు మేలు చేసేందుకే సర్కారు ఈ నిర్ణయం తీసుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇక పై ఆంగ్ల మాధ్యమంలో డీఎడ్

ఇప్పటి వరకు రాష్ట్రంలో డీఎడ్ తరగతులు కేవలం తెలుగు మాధ్యమంలో జరిగేవి. పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఇక నుంచి ఆంగ్ల మాధ్యమంలో డీఎడ్ తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లాలో 7290 సీట్లు ..

కర్నూలు జిల్లాలో ఒక ప్రభుత్వ డైట్ కళాశాల, 70 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో 7290 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాది డీసెట్ ప్రవేశ పరీక్ష్ష తక్కువ మంది రాశారు. వారిలో కూడా అర్హత సాధించిన వారు తక్కువే. ప్రభుత్వం అర్హత మార్కులు తగిస్తూ జీవో జారీ చేయడంతో ప్రతి ఒక్కరికీ సీటు లభించే అవకాశం ఉంటుంది.



విద్యుత్ సరఫరా లేని కర్నూలు జిల్లా పెచ్చెరువు గూడెం

- వెలుగులు చూడని గిరిజన గూడేలు
- సక్రమంగా వెలగని సోలార్ దీపాలు
- విద్యుత్ సరఫరాకు అడ్డొస్తున్న అటవీ చట్టాలు
- జంతువుల నుంచి కాపాడుకునేందుకు మంటలు వేసుకుంటున్న వైనం
- దినదిన గండంగా బతుకుతున్న అడవిబిడ్డలు

రాత్రి వేళల్లో భయపడుతున్నాం



మా గూడేనికి కరెంట్ లేదు.3 సోలార్ లైట్లువేసినా సక్రమంగా పనిచేయడం లేదు. రాత్రి పూట జంతువులు దాడి చేస్తాయోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నాం.

- దాసరి వెంకటేశ్వర్లు, చిన్నారుట్ల

కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి



విద్యుత్ సరఫరాకు కేంద్రప్రభుత్వం అనుమతి ఇవ్వాలి. గూడేలన్నీ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియాలో ఉండడం వల్ల అనుమతులు రావడం లేదు. జానాల గూడేనికి అనుమతులు రాబోతున్నాయి. కంజర్వేషన్ ఆక్ట్ 1980 ప్రకారం అటవీ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అనుమతులు రావడం కష్టం.

- వి.జయరాములు, ఫారెస్ట్ రేంజర్

సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తాం



ప్రస్తుతం అన్ని గూడేలకు సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని నెడ్క్యాప్‌ను సంప్రదించాం. వీధిలైట్లతో పాటూ ప్రతి ఇంటికీ ఒక బల్బును ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించమని కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపుతున్నాం. శాశ్వత పరిష్కారం కోసం అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం.

- జె. వెంకటమురళి ఐటీడీఏ పీఓ

చీకటి బతుకులు

అంగారక గ్రహం మీదకు వెళ్లే సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడంలో సఫలమైనా గిరిజనుల బతుకులు మార్చడంలో విఫలమవుతున్నారు పాలకులు. అడవి బిడ్డలకు అవి చేస్తాం..ఇవి చేస్తామని చెప్పుకునే ప్రభుత్వాలు గూడేల్లో కనీసం వెలుగులు నింపలేకపోవడంతో వారు చీకట్లో మగ్గుతున్నారు. రాత్రిపూట జంతువులు బారి నుంచి కాపాడుకోవడానికి మంటలు వేసుకొని కాపలా ఉండాల్సిన దుస్థితి. సోలార్ దీపాలు ఏర్పాటు చేసినా పనిచేయకపోవడంతో వారు దినదిన గండంగా గడుపుతున్నారు.



విద్యుత్ సరఫరా లేని ప్రకాశం జిల్లా చిన్నారుట్ల



పనిచేయని సోలార్‌వీధి లైట్లు

శ్రీశైలంప్రాజెక్ట్:

ఆదిమజాతి చెంచుగిరిజనులు నివసిస్తున్న గూడేల్లో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అటవీ చట్టాలు అడ్డంకిగా మారాయి. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని 14 చెంచు గిరిజన గూడేలు నేటికీ కటిక చీకట్లో మగ్గుతున్నాయి. జిల్లాలో జానాల, పెచ్చెరువు, నాయనిచెరువు, చెదరం పెంట, ప్రకాశం జిల్లాలో చిన్నారుట్ల, పెద్దారుట్ల, పెద్దచేమ, చింతల ముడిపి, గుండం చర్ల, చెన్నపాలెం, శాంతినగర్, గౌతమ బుద్ధుని చెంచుకాలనీ, ఇష్టకామేశ్వరీ, అల్లిపాలెం, దగ్గనాల, గార్పిపెంట, తెలుగురాయుని చెరువు, ఆలాటం, గుంటూరు జిల్లాలోని జెండాపేట గూడేల్లో విద్యుత్ వెలుగులు లేవు. వీటిలో 516 కుటుంబాలు నివసిస్తున్నాయి. కొన్ని గూడేలలో తాత్కాలికంగా సోలార్ లైట్లను వేసినప్పటికీ నిర్వహణ లేకపోవడంతో పనిచేయకుండా నిరుపయోగంగా మారిపోతున్నాయి. రాత్రి వేళల్లో విషపురుగులు, అడవి జంతువుల బారి నుంచి కాపాడుకోవడానికి మంటలు వేసుకుంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోననే భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నోసార్లు ఐటీడీఏ అధికారులు గూడేలకు విద్యుత్ సరఫరాకు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నా కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోవడం వారికి శాపంగా మారింది. జీవించే హక్కు ఉన్నప్పటికీ అటవీ చట్టాల వల్ల సొకర్యాలు పొందలేకపోతున్నామని వాపోతున్నారు.

వర్షాలకు ఇద్దరు మృతి

- 17 ఇళ్లు పూర్తిస్థాయిలో, 73కి పాక్షికంగా ధ్వంసం

కర్నూలు (అగ్రికల్చర్): జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా పలు ఇళ్లు కూలిపోయాయి. జిల్లాలోని వివిధ మండలాల్లో అధిక వర్షాల వల్ల వరద నీటిలో చిక్కుకోవడం, మట్టి మిద్దె కూలిన సంఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలో పూర్తిగా 17 ఇళ్లు, 73 ఏళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కర్నూలు రెవెన్యూ డివిజన్‌లో ఒకరు మృతి చెందగా, 15 ఇళ్లు పూర్తిగా, 48 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. నంద్యాల డివిజన్‌లో ఒకరు మృతి చెందగా ఒక ఇల్లు పాక్షికంగా దెబ్బతినింది. ఆదోని డివిజన్‌లో మూడు ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా, 24 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ మేరకు తహసీల్దార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమాచారం ఇచ్చారు.

రైలు కింద పడి యువకుడి మృతి

ఆదోని టౌన్: ఆదోని– నగరూరు రైల్వే స్టేషన్ పరిధిలో 481/78 కి.మీ. వద్ద గుర్తు తెలియని యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఫక్రుద్దీన్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఆయన వివరాల మేరకు మృతుడి వయసు 27 ఏళ్లు ఉండవచ్చని, ముంబయి–చెన్నై వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారి పడి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, శవాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉంచామని స్పష్టం చేశారు.

విద్యార్థి ఆత్మహత్య



కుమారుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు, (ఇన్‌సెట్‌లో) మృతి చెందిన ఉరుకుందు

పత్తికొండటౌన్: స్థానిక నాయీ బ్రాహ్మణ కాలనీలో నివాసం ఉంటున్న మంగలి నాగేష్, నాగమ్మ దంపతుల కుమారుడు ఎం.ఉరుకుందు(12) కడుపునొప్పి తాళలేక సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలు.. నాగేష్, నాగమ్మ దంపతులకు కుమార్తె, ఒక కుమారుడు కాగా కుమార్తెకు పెళ్లి చేశారు. కుమారుడు స్థానిక సెయింట్‌జోసెఫ్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఉరుకుందు ఉదయం స్కూల్‌కు వెళ్లమని చెప్పి, తండ్రి సెలూన్ షాపుకు వెళ్లగా, తల్లి కూలీ పనులకు వెళ్లింది. తల్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి ఎంత పిలిచినా తలుపు తీయకపోవడంతో చుట్టు పక్కల వారి సహాయంతో బలవంతంగా తలుపులు తెరిచి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లి సొమ్మసిల్లింది. కుటుంబ సభ్యులు విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. పాఠశాల మదర్ అన్నాగ్రేస్, హెచ్‌ఎం సిస్టర్ అనూఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు మృతికి సంతాపం తెలిపి తల్లిదండ్రులను పరామర్శించారు. ఎస్‌ఐ బి.మధుసూదన్‌రావు మృతిపై విచారణ జరిపారు. కేసు నమోదు చేసుకున్నామని ఎస్‌ఐ వివరించారు.

అక్రమ రవాణా..వాహనాలు సీజ్



అక్రమంగా బీడీ ఆకులు తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు

కల్లూరు (రూరల్): అనుమతులు లేకుండా అటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అటవీశాఖ అధికారులు సీజ్ చేసి జరిమానా విధించారు. నందికొట్కూరు నుంచి ఏపీ 21టీజెడ్ 8440 నెంబరు గల ట్రక్కులో అక్రమంగా వంట చెరుకును తరలిస్తుండగా నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్‌లో అటవీ శాఖ డీఎఫ్‌ఓ వెంకటేశ్వర్‌రావు, కర్నూలు ఎఫ్ఆర్‌ఓ అశోక్‌కుమార్, సిబ్బంది వాహనాన్ని తనిఖీ చేసి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేసి రూ.42 వేలు జరిమానా విధించారు. కల్లూరు మండలం యాపర్లపాడు అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను డీఎఫ్ఓ సీజ్ చేసి రూ.30వేలు జరిమానా విధించారు. అలాగే అనుమతి లేకుండా బీడీ ఆకులను ఏపీ 31వై 6002 టాటా ఏస్ వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా సీజ్ చేశారు.

అవినీతి కేసులో ఎస్ఐ, డ్రైవర్‌కు జైలుశిక్ష

కర్నూలు(లీగల్): వాహనానికి చెల్లించాల్సిన జరిమానాతో పాటు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన ఎస్ఐ రామచంద్రయ్య, అతని డ్రైవర్ టి.శ్రీనివాసులుకు రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ కర్నూలు ఏసీబీ కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. వివరాలు.. వైఎస్సార్ కడప జిల్లా వల్లూరుకు చెందిన సి.హెచ్.శ్రీనివాసులు తన టాటా ఏస్ మ్యాజిక్ ఆటోను ఆర్టీసీకి అనుబంధంగా పెట్టాడు. ఆటోను ఎస్ఐ రామచంద్రయ్య 2011 ఆగస్టు 13న సీజ్ చేశారు. ఆటోకు వేసిన జరిమానా రూ.వెయ్యితో పాటు రూ.2 వేలు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అందుకు అంగీకరించిన శ్రీనివాసులు కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అదే నెల 17వ తేదీన కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్ఐకి జరిమానాతో పాటు రూ.2 వేలు లంచం ఇచ్చేందుకు వెళ్లగా డ్రైవర్ టి.శ్రీనివాసులుకు డబ్బు ఇవ్వమని ఎస్ఐ చెప్పాడు. డబ్బు ఇచ్చిన వెంటనే ఏసీబీ పోలీసులు దాడి చేసి మధ్యవర్తుల సమక్షంలో పంచనామా చేసి అరెస్టు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు ఎస్ఐకి రూ.2 వేలు, డ్రైవర్‌కి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె.సుధాకర్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీ జి.ఎస్.రాంభగవాన్ వాదించారు.

మానసిక వికలాంగులకు న్యాయ సహాయం



మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లోక్ అదాలత్ జడ్జి సోమశేఖర్

కల్లూరు (రూరల్): మానసిక వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని లోక్ అదాలత్ జడ్జి ఎం.ఏ.సోమశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మలియాడన్ చారిటబుల్ ట్రస్ట్‌లో మానసిక వికలాంగులకు అరటిపండ్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ న్యాయసేవాధికార సంస్థ ద్వారా మహిళలకు, పిల్లలకు, రూ.లక్ష లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి, విపత్తుకు గురైన వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు, లోక్ అదాలత్ సభ్యులు ఎం.ఏ.తిరుపతయ్య, రవిరాజు, కె.రాంపుల్లయ్య పాల్గొన్నారు.

అగ్రపూజ్యాయ
ఏకదంతాయ

- జిల్లావ్యాప్తంగా కొలువుదీరిన 6 వేల వినాయక విగ్రహాలు
- కర్నూలులోనే 1500 గణేశులు
- మట్టి గణనాథుల వైపు ప్రజల చూపు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు):

గణేశ్ ఉత్సవాల సందర్భంగా గణనాథుల సందడి కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఆరు వేలకు పైగా భారీ వినాయక విగ్రహాలు కొలుదీరాయి. కర్నూలు నగరంలోనే 1500లకుపైగా విగ్రహాలు పూజలందుకుంటున్నాయి. ఈసారి మట్టి వినాయక విగ్రహాలపై జనాలు మొగ్గ చూపారు.

పర్యావరణ చైతన్యం..

పర్యావరణ వేత్తలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు మట్టి గణపయ్యలపై ఎక్కువగా మొగ్గ చూపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలతో నదులు, చెరువులు, బావులు కలుషితమవుతున్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాల కొనుగోలుకు ప్రజలు మొగ్గ చూపారు. విస్తృతమైన ప్రచారంతోనే ప్రజల్లో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఇదే నినాదాన్ని భవిష్యత్‌లోనూ విస్తృత పరిస్తే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలకు పూర్తి స్థాయిలో పులిస్టాప్ పెట్టే అవకాశం ఉంది.

పెరిగిన ధరలు..

జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన విగ్రహాలు ఒక



రాంజల రోడ్డులో కొలువుదీరిన భారీ గణపతి

మోస్తరు నుంచి భారీవే. ఎనిమిది అడుగుల నుంచి 25 అడుగుల ఎత్తున విగ్రహాలు ఉన్నాయి. ఇందులో కర్నూలులో ఎక్కువగా భారీ విగ్రహాలు కనిపిస్తున్నాయి. గతంతో పోల్చుకుంటే ఈసారి విగ్రహాల ధర పెరిగింది. గతేడాది 20–25 అడుగుల మధ్య విగ్రహాలు లక్ష నుంచి రూ.1.50 లక్షలు ఉండేవి. ఈసారి అదే విగ్రహాలు రూ.1.30 నుంచి రూ.1.65 లక్షల వరకు ధర పలికాయి. అయినా యువకులు చందాలు వేసుకొని విధిలో గణనాథులను కొలువు దీర్చారు. దాదాపు 15 అడుగుల విగ్రహాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పల్లెల్లో మూడు రోజులకే నిమజ్జన కార్యక్రమాలను చేపట్టారు. కర్నూలులో 9వ రోజు, ఆదోని, నంద్యాలలో 5వ రోజు మంగళవారం నిమజ్జన కార్యక్రమాలను చేపడుతారు.

మంచి పరిణామం:

ఈ సారి మట్టి వినాయక విగ్రహాలనే అధికంగా కొలువుదీర్చారు. ఇది మంచి పరిణామం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో పర్యావరణానికి ఇబ్బంది. వచ్చే ఏడాది అన్ని మట్టి వినాయక విగ్రహాలే కొలువు దీరాలి. ఇందుకు పెద్ద ఎత్తున గణేష్ కేంద్ర మహోత్సవ కమిటీ కృషి చేస్తుంది.

– కాశీ విశ్వనాథ్, గణేష్ కేంద్ర మహోత్సవ కమిటీ సభ్యుడు, కర్నూలు



పరమేశ్వరుని అవతారంలో పార్వతీ పుత్రుడు,



వృక్ష గణపతి



రైతు గణపతి



క్రాంతి నగర్‌లో బాహుబలి-2 వినాయకుడు

గణనాయకం..అపురూపం



మండిగిరిలో గరుడ పక్షిపై ఏక దంతుడు

హైందవ సంప్రదాయంలో తొలిపూజ అందుకునే గణనాథుడు ఆదోని పట్టణంలో వివిధ రూపాల్లో వెలిశారు. ఎంఐజీ కాలనీ రాంజల రోడ్డులో ఆదిశేషుడి అవతారంలో, గణేశ్ సర్కిల్‌లో మహరాజ్ గణపతిగా, క్రాంతి నగర్‌లో బాహుబలి-2 వినాయకుడి కొలువు దీరాడు. మండిగిరిలో గరుడ పక్షిపై భక్తులకు దర్శనమిచ్చాడు. హవన్నపేటలో పరమేశ్వరుడి రథం లాగుతూ తల్లిదండ్రుల ప్రేమను చాటుతూ కనువిందు చేశాడు.

- ఆదోని అర్బన్

అమృత భాషగా మారుద్దాం..



అమ్మ పాలలోని కమ్మదనం తెలుగు భాషలోనే మిలితమై ఉంది. అందుకే పల్లెభాషలో ఉన్నంత సొగసు నాగరిక భాషలో రాదు. వ్యవహారిక భాషలో ఉన్నంత ఆత్మీయత గ్రాంథిక భాషలో రాదు. గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషకు జీవం పోసి దానినే సాహిత్య భాషగా మార్చారు. తెలుగును ప్రస్తుత తరం మృతభాషగా మార్చడం కాదు.. దానిని అమృతభాషగా భావించి అనునిత్యం తెలుగు భాషా ఔన్నత్యానికి కృషి చేయాలి.

– వెల్దండి శ్రీధర్, కర్నూలు

మట్టి పరిమళానికి

తెలుగు భాషలో సొగసైన మైన నుడికారాలు, సొంపైన ఆ భాష మాధుర్యం ద్విగు భాషలోని మాండలికాలు ఆ నను పరిమళింపజేస్తున్నా రెక్కలనిచ్చి స్వేచ్ఛగా ఎగ వర్ధమాన రచయితలు తెలు ళింపును పరివ్యాప్తం చేస్తున్నా



అమ్మ భా
కమ్మనైన

- నేడు తెలు

వ్యవహారిక భాషలో కథా రచన చేసిన కర్నూలు జిల్లా రచయితలు ఎందరో ఉన్నారు. 1980లో కె.ఎన్.ఎస్.రాజు, తెలుగు మాండలికంలో కథలు రాశారు. శిష్టు కృష్ణమూర్తి అనే రచయిత లచ్చి పాటలు రాశారు. జానపద కవి గిరి రాజులు 'ఎన్నెల్లో నా లచ్చి' పేరుతో కర్నూలు మాండలికంలో జానపద గీతాలు రాసి ప్రచురించారు. ప్రముఖ జానపద కవి డాక్టర్ పోతన కర్నూలు మాండలికంలో ఉండే అనేక జానపద గీతాలు సేకరించి రేడియో ద్వారా ప్రసారం చేశారు.

మాండలిక పరిమళం..

కర్నూలు జిల్లాలో ఆదోని డివిజన్ పరిధిలో మొలగవల్లిలో పుట్టి పెరిగిన నాగప్ప గారి సుందర్రాజు ఆ ప్రాంతపు మండలికానికి పెద్దపీట వేస్తూ అచ్చం ఆ ప్రాంత యాసలో కథలు రాశారు. 'మాది గోడు కతులు' పేరుతో ఆయన నంలో కథల పేర్లు కూడా ఉన్నాయి. నడిమింటి బోడెక్క రెడ్డి మనవరాలి మింద మొ కత... ఇలాంటి ఆదోని ఆస్ప లోనే సుందర్రాజు కథలు రాసి కానికి 'సాహిత్య భాష' గౌర బాటలో వచ్చిన 'కథా సమయ జి.వెంకటకృష్ణ, హరికిషన్, టి. జి.ఉమామహేశ్వర్రావు చాలా క కాన్ని రాసి దాని సోయగానికి కృష్ణ – గరుడ స్తంభం, హరికిష ఇనాయతుల్లా – నిచ్చెన, ఉమా

- ఆదోని పట్టణంలో 34 మట్టి వినాయక విగ్రహాలు
- ప్రత్యేక వేదికలపై కొలువు దీరిన గణనాథులు

ఆదోని: వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకుల్లో చైతన్యం వెల్లివిరిసింది. ఆదోని పట్టణంలో అధికారికంగా 312 చోట్ల గణపయ్యలను నిర్వాహకులు కొలువు దీర్చారు. ఇందులో ఐదు అడుగుల నుంచి 18 అడుగుల ఎత్తుతో ఉన్న 34కు పైగా మట్టి గణపయ్యలు ఉన్నాయి. గత సంవత్సరం కేవలం 4 మాత్రమే మట్టి గణపతులు కొలువు దీరారు. రసాయనాలతో తయారైన వినాయకులను ప్రతిష్టించి సాగు, తాగు నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి హాని జరుగుతోందని సామాజికవేత్తలు చేసిన ప్రచారం చవితి ఉత్సవాల నిర్వాహకల్లో ఆలోచన రగిల్చింది. దీంతో చాలా మంది రసాయనాలతో తయారైన విగ్రహాల స్థానంలో మట్టితో తయారు చేసి ప్రకృతి సిద్ధమైన రంగులు అద్దిన గణనాథులనే మాత్రమే కొలువుంచారు. దీంతో అన్ని వర్గాల్లోనూ హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. ఉత్సవాల కేంద్ర కమిటీ నేతృత్వంలో వీహెచ్‌పీ కార్యాలయంలో ఉగ్రనరసింహ స్వామి అవతారంలోని మట్టి గణపయ్య బక్తులకు దర్శనం ఇస్తున్నారు. షరాఫ్ బజారులో కాళభైరవుడితో పాటు మండగిరి, మేదరిగేరి, ఎమ్మిగనూరు క్రాస్ రోడ్డు, బుడ్డేకల్లు, సంతపేట, హావన్నపేట, నారాయణ గుంత మొత్తం 34 చోట్ల మట్టి గణపయ్యలు భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నారు. ఇందులో ఐదు అడుగుల

ప్రతిబింబం



సామెతలు, మధుర
పలుకుబళ్లు ఉండటంతో
ణీకృతమయ్యింది. తెలుగు
యా ప్రాంతాల మట్టి వాస
ు. మాటకు సహజత్వపు
లా చేసేదే మాండలికం.
గు మాండలికాన్ని తమ కథల్లో రాస్తూ దాని గుబా
ారు. – *గుండంపాటి విజయసారథి, కర్నూలు*



- కర్నూలు జిల్లాలో వ్యవహారిక భాషా ఉద్యమం
- కర్నూలు మాండలికంలో కథా రచన
- మాతృ భాషకు పెద్దపీట

ాష.. యాస

గు భాషా దినోత్సవం

అమ్మ నుంచి నేర్చుకున్న కమ్మనైన తెనుగు.. పాలు, పెరుగు కన్న.. జున్ను, వెన్న కన్న .. నారికేళ పాకము కన్న.. నారింజ రసము కన్న మిన్నయైన మాధుర్యం..అన్నారు తెలుగు భాషా ప్రేమికులు. అష్టావధానం వంటి అపురూపమైన, అరుదైన, అద్వితీయమైన ప్రక్రియ ప్రపంచంలో ఒక్క తెలుగు భాషలో మాత్రమే ఉంది. సి.పి.బ్రౌన్ వంటి ఆంగ్ల మేధావి తెలుగు భాషలోని మాధుర్యానికి మైమరచిపోయి.. వేమన తెలుగు పద్యాలను ప్రపంచానికి పరిచయం చేశారు. పది భాషలు నేర్చుకుని కన్నడ మాతృ భాషగా కల్గిన శ్రీకృష్ణదేవరాయలు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని చాటిచెప్పడమే తెలుగులోని మాధుర్యానికి తార్కాణం. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిన పండితోత్తములలో గిడుగు రామమూర్తి పంతులు ప్రముఖులు. ఆగస్టు 29, 1863లో శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో పుట్టి పెరిగిన గిడుగు..ఆదివాసీలు మాట్లాడే సవర భాషకు రచనా భాగ్యం కల్పించి..వ్యవహారిక భాషోద్యమానికి శ్రీకారం చుట్టారు. కర్నూలు జిల్లాలో వ్యవహారిక భాషా ఉద్యమం చురుగ్గా సాగుతోంది. ఇక్కడి రచయితలు.. కర్నూలు యాసలో రచనలు చేస్తున్నారు. మంగళవారం.. తెలుగు భాషా దినోత్సవం. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం..

– కర్నూలు(కల్చరల్)



రాసిన ఈ కథా సంకల
కర్నూలు మాండలికంలో
బసివిరాలయ్యేద... ఈరా
నుసుండాది, జోరేసావు
ప్రాంతపు మాండలికం
కర్నూలు జిల్లా మాండలి
ాన్ని కల్పించారు. అదే
' సంస్థ కథా రచయితలు
వెంకటేష్, ఇనాయతుల్లా,
థల్లో కర్నూలు మాండలి
న్నె తెచ్చారు. జి.వెంకట
– మాయమ్మ రాచ్చాసి,
మహేశ్వర్ – పరాయోళ్లు,

వెంకటేష్ – ఏంటి కేడ్సాల... కథలు పూర్తిగా కర్నూలు మాండలికంలో ఉండటంతో అవి తెలుగు సాహితీ ప్రియుల దృష్టిని ఆకర్షించాయి. ఇప్పటికీ గిడుగు బాటలో వ్యవహారిక భాషకు సొగసులద్దుతూ కథలు రాస్తున్న వర్ధమాన రచయితలు కర్నూలు జిల్లాలో ఉన్నారు. మారుతి, జంధ్యాల రఘుబాబు, నాగమణి ఈ దిశగా కృషి చేస్తున్నారు.

మధురమైన భాష తెలుగు



తెలుగు భాష ప్రపంచంలోనే అత్యంత మధురమైనది వెలుగొందుతోంది. తెలుగు భాష మాట్లాడుతున్న వ్యక్తి శరీరంలోని నాడీ వ్యవస్థలో 72,000 న్యూరాన్లు క్రియాశీలకంగా పనిచేస్తాయని వైద్యుల పరిశీలనలో తేలింది. ప్రపంచంలోని ఏ ప్రాంతంలోని భాష మాట్లాడినప్పుడు కూడా శరీరంలో ఇటువంటి ప్రకంపనలు కలుగవు. తెలుగు భాషను దేశంలోనే అత్యుత్తమమైనదిగా కృష్ణదేవరాయలు వర్ణించారు. తెలుగులోని వ్యవహారిక భాషకు అగ్రతాంబూలమిచ్చిన గిడుగు పంతులుకు తెలుగు జాతి రుణపడి ఉంటుంది.

– *డాక్టర్ విజయ్‌కుమార్, తెలుగు శాఖ అధ్యక్షుడు, సిల్వర్‌జూబ్లీ కళాశాల, కర్నూలు*

కర్నూలు మాండలికం సొగసైనది



నేను తెలంగాణ, కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని తెలుగు మాండలికాల రచనలు చదివాను. కర్నూలు జిల్లాలో మొలగవల్లి ప్రాంతానికి చెందిన నాగప్పగారి సుందర్రాజు రాసిన మాండలికం చాలా అద్భుతమైనదిగా నాకు అనిపించింది. ఆదోని, ఆస్పరి ప్రాంతంలోని పల్లె భాషలోని యాసను ఆ రచయిత కళ్లకు కట్టినట్లుగా మన ముందు దృశ్యం కదులుతుందేమో అన్న సజీవంగా రాయడంతో ఆ భాష గుండెకు హత్తుకుంటుంది. కర్నూలు మాండలికం చాలా సొగసైనది. దీనిని జిల్లా రచయితలు పెంచి పోషించాల్సిన అవసరముంది. – *ఎ.వి.రెడ్డి, సాహిత్యాభిమాని*

అగ్రతాంబూలం ఇవ్వాలి



ఆదికవి నన్నయ నుంచి ఆధునిక కవుల వరకు తెలుగు భాషలోని మాధుర్యాన్ని అడుగడుగునా ప్రతిబింబింపజేస్తూ అద్భుతమైన కావ్యాలు రచించారు. తెలుగు భాషలోని రామణీయకతకు సొగసులు దిద్దారు. ఎంత దూరమేగినా సొంత ఊరు అయినవారు అంతరాన ఉందురు... అన్నట్లు వ్యవహారిక భాష తెలుగు వారినందరినీ ఒక చోటకు చేర్చి తెలుగు గుమ్మానికి తోరణాలుగా మారుస్తుంది. పల్లెల్లో మాట్లాడే వ్యవహారిక భాష ప్రతి ఒక్కరి గుండెకు హత్తుకుంటుంది... ఏదో తెలియని గమ్మత్తును అందిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ వ్యవహారిక భాషకు అగ్రతాంబూలం ఇవ్వాలి. – *కళ్యాణదుర్గం స్వర్ణలత, కర్నూలు*

మట్టి' దళపతి



హెచ్‌పీ కార్యాలయంలో కొలువు దీరిన మట్టి గణపయ్య

ంచి 18 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలు ఉన్నాయి. మిగిలిన వారు
ాడా మట్టి గణపయ్యలను కొలువు దీర్చిన నిర్వాహకులను స్ఫూర్తిగా
సుకోవాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు.

మూడేళ్లుగా మట్టి వినాయకుల కొలువు



మేము 27 ఏళ్లుగా వినాయకుడిని ప్రత్యేక వేదికపై కూర్చోపెడుతున్నాం. రసాయనాలతో కూడిన గణపయ్యలను కొలువు దీర్చి తాగు నీటిలో నిమజ్జనం చేయడం మంచిది కాదనే అభిప్రాయం ఉండేది. అందుకే మూడేళ్లుగా మట్టి గణపయ్యను కొలువు దీర్చుతున్నాం.

–హస్‌ముఖ: ప్రత్యేక వేదిక నిర్వాహకుడు, షరాఫ్ బజార్

పవిత్రత పరిరక్షణ



రసాయనాలతో కూడిన విగ్రహాలను పూజించి నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల ప్రజలకు, పర్యావరణానికి కొంత కీడు జరుగుతోంది. దేవదేవుడు కీడును హర్షించడు. మట్టితో చేసిన గణనాథుల శిథిలాలు నిమజ్జనం తరువాత నీటిలో కలిసిపోతాయి. పవిత్రత పరిరక్షణకు ఇదో మార్గమని మా అభిప్రాయం. అందుకే మట్టి వినాయకుడిని కొలువు దీర్చాం.

– *శరణబసవ, ఉత్సవ వేదిక నిర్వాహకుడు, మారాతాగేరి*

అపరాధం జరుగుతోంది



వేదికలపై కొలువు దీరిన మహా గణపయ్యను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తాం. అనంతరం నీటి వనరుల్లో నిమజ్జనం చేస్తాం. అయితే విగ్రహాల తయారీకి వినియోగించిన ఇనుప చువ్వలు, వెదురు కర్రల కోసం కొంత మంది విగ్రహాలను బయటకు తీసి పగులగొడుతున్నారు. కాళ్లతో తొక్కుతున్నారు. వెదురు కర్రలను పొయ్యిలో పెట్టుకునే వారు కూడా చాలా మంది ఉన్నారు. మేము ఎంతో పవిత్రంగా పూజించిన దేవుడికి ఇది అపరాధమని బాధ కలిగింది. అందుకే మట్టితో చేసిన విగ్రహం ఏర్పాటు చేశాం. ఇక ఏ బాధ ఉండదు.

– *నాగరాజు, వేదిక నిర్వాహకుడు, సంతపేట*

లంబోదరుడి లడ్డూ

రూ.1,16,000

మిడుతూరు: మండలంలోని చౌట్కూరు గ్రామంలో లంబోదరుడి లడ్డూ రూ.1,16,000 పలికింది. గ్రామానికి చెందిన శ్వేత బోర్‌వెల్స్ అధినేత మధుసుధన్‌రెడ్డి దీనిని దక్కించుకున్నారు. లడ్డూ వేలం అనంతరం గణనాథున్ని మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గంగమ్మ ఒడికి చేర్చారు. నిమజ్జనోత్సవంలో యువత సందడి చేసింది. 49–బన్నూరు గ్రామంలోనూ గణేశ్ నిమజ్జనం వేడుకగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టిబంబోబస్తు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నాగరాజారావు, గోపాల్‌రెడ్డి , మాణిక్యరెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘన నిమజ్జనం




సోమవారం బేతంచెర్ల పట్టణంలో నిజమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు

ఉల్లికోడు.. నారుకు పోటు!

- ఆలస్యంగా సాగయ్యే వరి నారు, పంటకు తెగులు బెడద అధికం
- నివారణపై ఆలూరు ఏఓ సూచనలు

ఆలూరు రూరల్ :



ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో వరి సాగుకు అదను దాటింది. అయితే చాలా మంది రైతులు అదను దాటినా వరిసాగుపైనే ఆసక్తి చూపుతున్నారు. త్వరలో దిగువ కాల్వకు నీరు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఇప్పుడిప్పుడే నారుమళ్లను సిద్ధం చేస్తున్నారు. అయితే అదను దాటిన తర్వాత పోసే నారు, సాగు చేసే పంటకు ఉల్లికోడు తెగులు బెడద అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో చీడపీడల నివారణపై ఆలూరు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస రెడ్డి(8886613951) రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. వరిని హాలహర్వి, హొళగుంద మండలాల్లోని తుంగభద్ర దిగువ కాలువ కింద రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. ఈ క్రమంలో వరినారు, పైరుకు ప్రధానంగా కాండం తొలిచే పురుగు, ఉల్లికోడు తెగులు, తామర పురుగు, తాటాకుతెగులు (హిస్పా), నారును కత్తిరించే లద్దె పురుగులు ఆశించే పరిస్థితి ఉంది. వీటిని సరైన సమయంలో నివారించుకుంటేనే దిగుబడులు ఆశించిన మేరకు లభించే అవకాశం ఉంది.



పాడి-పంట

ఉల్లికోడు తెగులు..

ఈ తెగులుకు కారణమైన పురుగు దోమజాతికి చెందింది. ఈ పురుగు ఎరుపు రంగులో ఉంటుంది. దీన్ని దుంపరోగం, గొట్టరోగం అని కూడా పిలుస్తారు. పిల్ల పురుగులు కాండంలోనికి చొచ్చుకెళ్లి అంకురం వద్ద వృద్ధి చెందుతాయి. దీంతో అంకురం ఆకుగా వృద్ధిచెందక ఆకుపచ్చని పొడుగాటి గొట్టంగా మారి ఉల్లికోడులా బయటకు వస్తుంది. వరినాట్లు ఆలస్యమయ్యే ప్రాంతాల్లో ఈ పురుగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. నివారణలో భాగంగా నారుమడిలో చదరపుమీటరు విస్తీర్ణంలో ఉల్లికోడు సోకిన పిలక కనిపిస్తే ఒకటి కనిపిస్తే ఆర్థిక నష్టపరిమితి స్థాయిని గుర్తించాలి. వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. సెంటు విస్తీర్ణానికి 160 గ్రాముల కార్బోఫ్యూరాన్/ 50 గ్రా. ఫోరేట్ గుళికలను మొలకెత్తిన 10 నుంచి 15 రోజుల దశలో చల్లాలి.

కాండం తొలుచు పురుగు..

రెక్కల పురుగు పసుపురంగులో ఉంటుంది. ఆడపురుగు ముందు రెక్కలమధ్య భాగంలో నల్లటి మచ్చ ఉంటుంది. ఇవి గుడ్లను ఆకుల చివరిభాగంలో సమూహంగా పెడతాయి. పిల్ల పురుగులు కాండంలోనికి చొచ్చుకొని పోవడం వల్ల లేత నార చనిపోతుంది. నారమడిలో సస్యరక్షణను నిర్లక్ష్యం చేస్తే నారు ద్వారా పంట పొలాన్ని ఆశిస్తుంది. చదరపు మీటరు నారుమడిలో ఒక గుడ్ల సముదాయం లేదా ఒక తల్లి రెక్కల పురుగు కనిపించిందంటే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. లీటర్ నీటికి 2.5 మి.లీ. క్లోరోఫైరిఫాస్/1.5గ్రా. ఎసిపేట్/2మి.లీ. ప్రొఫినోపాస్ కలిపి పిచికారి చేయాలి.

తాటాకు తెగులు..

ఈ పురుగు నీలంతో కూడిన నలుపు రంగులో ఉంటుంది. పైన చిన్న ముళ్లులుంటాయి. తల్లి పురుగు ఆకుచివరన, ఆకువెనక గుడ్లు పెడుతుంది. పిల్లపురుగులు ఆకుపొరల మధ్యకు వెళ్లి పచ్చని పదార్థాన్ని గోకి తింటాయి. పెద్ద పురుగులు కూడా ఆకుపై పొరను చారలు చారలుగా గోకి తింటాయి. దీంతో ఆకులు ఎండిపోతాయి. లీటరు నీటికి 2 మి.లీ. ప్రొఫినోపాస్/ 1.6 మి.లీ. మోనోక్రోటోపాస్ కలిపి పిచికారి చేయాలి.

తామర పురుగులు ..

మెట్ట నారుమడుల్లో పురుగు ఉద్ధృతి అధికంగా ఉంటుంది. పిల్ల పురుగులు, పెద్ద పురుగులు ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. అలా చేయడం వల్ల ఆకు అంచులు పైకి ముడుచుకుపోతాయి. వర్షాభావ పరిస్థితుల్లో ఇవి ఎక్కువగా వృద్ధి చెందుతాయి. 1.6 మోనోక్రోటోపాస్/ 2.5 మి.లీ. క్వినాల్‌పాస్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

లద్దె పురుగు..

లద్దె పురుగులు లేతనారను కత్తిరిస్తాయి. పగలు మొదలులో దాగి రాత్రి వేళ నారుపై దాడి చేస్తాయి. నివారణలో భాగంగా నారుమడి, గట్లపై కలుపు లేకుండా చూడాలి. నారుమడిని పూర్తిగా నీటితో నింపితే లోపల దాగిఉన్న లద్దె పురుగులు బయటకు వస్తాయి. వీటిని కొంగలు వంటి సహజ శత్రువులు తిని కొంతవరకు నివారిస్తాయి. అప్పటికీ వీటి ఉద్ధృతి ఉంటే లీటర్ నీటికి 2 మి.లీ. ఫినోలాపాస్ / 1.6 మి.లీ. మోనోక్రోటోపాస్ కలిపి పిచికారి చేయాలి.

అమరవీరుల స్ఫూర్తిగా పోరాటాలు



అమరవీరులకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాలకు సంబంధించి 20 ఆగస్టు 2000 నాడు టీడీపీ ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరవీరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి స్ఫూర్తిగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మురళీకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం అమరులకు సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మురళీ కృష్ణ మాట్లాడుతూ..ప్రపంచ బ్యాంకు ఒప్పందం మేరకు నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ బోర్డును మూడు ముక్కలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ చేసిన పోరాటంలో పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు అమరులయ్యారని ఆవేదన చెందారు. వారి స్ఫూర్తిగా సమస్యలపై పోరాడతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామాంజనేయులు, నాయకులు ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధికి వ్యాక్సినేషన్

- సెప్టెంబర్ 28 వరకు కార్యక్రమం
- పూర్తిగా ఆన్‌లైన్ నమోదు

కర్నూలు(అగ్రికల్చర్): పశు సంవర్ధకశాఖ ఈ నెల 26 నుంచి పెద్ద ఎత్తున గాలికుంటు వ్యాధి టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లావ్యాప్తంగా గేదెలు, అవులు, ఎద్దులన్నిటికీ ఉచితంగా టీకాలు వేస్తున్నారు. కార్యక్రమాన్ని వచ్చే నెల 28 వరకు నిర్వహించనున్నారు. అయితే ఈ సారి కూడా టీకాలు వేసే కార్యక్రమాన్ని కంప్యూటరీకరించి అన్‌లైన్‌లో ముఖ్యమంత్రి డ్యాష్ బోర్డుకు అప్‌లోడ్ చేయనున్నారు. టీకాలు వేసిన పశువులకు సంబంధించిన రైతు అధార్ నెంబరు, సెల్ నెంబరు, ఇతర వివరాలు తీసుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ట్యాబ్‌ల ద్వారా టీకా వేయడాన్ని ఫొటో కూడా తీస్తారు. గాలికుంటు వ్యాధిని సమూలంగా నివారించాలంటే ప్రతి పశువుకూ టీకా వేయాల్సి ఉంది. ఇప్పటి వరకు సరిగా జరగడం లేదన్న ఆరోపణల మేరకు ప్రభుత్వం 2016 నుంచి ఆన్‌లైన్ నమోదును చేపట్టింది. కార్యక్రమానికి టెక్నికల్ అధికారిగా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం పశువైద్యాధికారి డాక్టర్ రవిబాబు వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క పశువు కూడా తప్పిపోకుండా టీకాలు వేయాలనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్‌లో టీకాల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. రైతులు విధిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధశాఖ జేడీ డాక్టర్ సుదర్శన్ కుమార్ కోరారు.

41 మండలాల్లో అధిక వర్షపాతం

- 13 మండలాల్లో లోటు
- కొనసాగుతున్న వర్షాలు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా వ్యాప్తంగా వర్షాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు పలు మండలాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా మంత్రాలయంలో 42.4 మి.మీ. జిల్లా వ్యాప్తంగా 6మి.మీ. వర్షపాతం నమోదైంది. పగిడ్యాలలో 29, సి.బెళగల్‌లో 22.8, గూడూరులో 22.4, కోసిగి 20.4, శ్రీశైలం 19.6, కర్నూలు 19.4, నందవరం 18.6, కల్లూరు 18.4 మి.మీ. ప్రకారం వర్షాలు కురిశాయి. ఆగస్టు నెలకు సంబంధించి ఇప్పటి వరకు 26శాతం అధిక వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 135 మి.మీ. ఉండగా 28వ తేదీ నాటికే 169.7 మి.మీ. నమోదు కావడం విశేషం. 54 మండలాల్లో 13 మినహా మిగిలిన అన్ని మండలాల్లో సాధారణానికి మించి వర్షాలు కురిశాయి. కోసిగి, పాములపాడు, జుపాడుబంగ్లా, ఎమ్మిగనూరు, కౌతాళం, మహానంది, ఆదోని, ఓర్వకల్, నంద్యాల, ఆళ్లగడ్డ, గోస్పాడు, అవుకు, చాగలమర్రి మండలాల్లో అధిక వర్షాలు కురిశాయి. దేవనకొండ, ఆలూరు, శ్రీశైలం, పెద్దకడుబూరు, హొళగొంద, తుగ్గలి, ప్యాపిలి, బనగానపల్లి, ఆస్పరి తదితర మండలాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతం ఉంది.

ఖరీఫ్ పంటలపై నేడు కలెక్టర్ సమీక్ష

కర్నూలు(అగ్రికల్చర్): ఖరీఫ్ పంటల పరిస్థితిపై ఏడీఏ, డీడీఏలతో మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టరేట్ మీటింగ్ హాలులో సమావేశం నిర్వహిస్తారు. ప్రస్తుత వర్షాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల పరిస్థితిపై సమావేశంలో చర్చిస్తారని అగ్రానమీ ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి సోమవారం తెలిపారు.

గొర్రెల పెంపకందారుల ధర్నా

కర్నూలు(న్యూసిటీ): గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నిధులను 75 శాతం సబ్సిడీతో గొర్రెల పెంపకందారుల ప్రాథమిక సొసైటీలకు మంజూరు చేయాలని కోరారు. జీఓ నెంబర్ 63 ప్రకారం ప్రతి సహకార సంఘానికి ఐదు నుంచి 26 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. ఏటా జీవాలకు నాలుగు సార్లు డివార్మింగ్ మందులు తాపించాలన్నారు. జీవమిత్ర ద్వారా గొర్రెల పెంపకందారుల పిల్లలకు పశు వైద్యంపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడు కె. మల్లేష్ మాట్లాడుతూ నందవరం, బనగానపల్లె మండలాలతోపాటు ఆస్పరి మండలం ములగుంద, వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామంలో కుక్కల దాడిలో మరణించిన గొర్రె పిల్లలకు సంబంధించి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు షడ్రక్, గొర్రెల పెంపకందారుల సంఘం నేతలు రాముడు, గోవిందు పాల్గొన్నారు.

కొత్త ఐడియా గురూ!

- వెంట్రుకలతో పందుల బెడదకు చెక్
- మంగలి షాపుల నుంచి వెంట్రుకల సేకరణ
- రుద్రవరం మండల రైతుల కొత్త ఐడియా



పందులు సంచరించే చోట్ల వెంట్రుకలు పడేస్తున్న రైతు

రుద్రవరం: పందుల దాడుల నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కొందరు పొలం చుట్టూ తంతె(ఇనుప తీగ) చుడుతుండగా మరికొందరు చీరలు చుట్టి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే రానురాను పందులు వీటికి అలవాటు పడుతుండడంతో రైతులు కొత్త ఐడియాతో ముందుకెళ్లక తప్పడం లేదు. ఏటా ఒక కొత్త ప్రయోగం ఆచరిస్తుండగా మరుసటి ఏడాది వాటిని పందులు పసిగడుతుండడంతో ఫలితం లేకుండా పోతోంది. అటవీ అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. మరోవైపు వాటిని చంపితే కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో నల్లమల అటవీ సమీపాన ఉన్న రుద్రవరం, మరో 11 గ్రామాల రైతులు ఈ ఏడాది వినూత్నంగా ఆలోచించారు. మంగలి షాప్‌లో కటింగ్ చేసిన తర్వాత వచ్చే వెంట్రుకలను తెచ్చి పందులు సంచరించే ప్రాంతాలు, దారుల్లో వెదజల్లుతున్నారు. పంటలపై దాడులు చేస్తే పందులు నిత్యం భూమిని వాసన చూస్తూ వెళ్తుంటాయి. ఆ సమయంలో వాటి ముక్కు రంధ్రాల్లోకి వెంట్రుకలు వెళ్లి శ్వాసకు ఆటంకం కల్గిస్తాయని రైతులు చెబుతున్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడే పందులు పంటలపై దాడులు చేయలేవని, ఇలా పంటలను కాపాడుకుంటున్నామని పేర్కొంటున్నారు.



బార్బర్ షాప్‌లో వెంట్రుకలు సేకరిస్తున్న రైతులు

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాగు ప్రశ్నార్థకమే!

- పోతిరెడ్డిపాడు నుంచి ఇప్పట్లో నీటి విడుదల లేనట్టే
- శ్రీశైలం నీటి మట్టం మరో 70.7 అడుగులు పెరిగితేనే ఆశలు
- రెండు పంటలను కోల్పోనున్న ఆయకట్టు రైతులు



పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ (ఇన్‌సెట్) వెలవెలబోతున్న ఎస్‌ఆర్‌ఎంసీ

జూపాడుబంగ్లా:

పోతిరెడ్డిపాడు దిగువన ఉన్న ఎస్సార్బీసీ కాల్వ, తెలుగుగంగ, కేసీ ఆయకట్టు కాల్వ కిందనున్న ఆయకట్టులో ఈ ఏడాది సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ఖరీఫ్‌పై ఆశలు వదులుకున్న రైతులు రబీకి నీరందుతుందా లేదోనని ఆందోళన చెందుతున్నారు. రాయలసీమ ప్రాంతాల్లోని సాగునీటి ప్రాజెక్టులకు చుక్కనీరు అందాలన్నా పోతిరెడ్డిపాడు ద్వారానే కృష్ణానది నీరు విడుదల కావాలి. శ్రీశైలం జలాశయంలో 854 అడుగుల నీటిమట్టం ఉంటేనే పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల సాధ్యమవుతుంది. వర్షాభావ పరిస్థితుల్లో శ్రీశైలం జలాశయంలోకి ఆగస్టు నెల పూర్తయినా వరద నీరు చేరక పోవడంతో ఆయకట్టు రైతులు అయోమయంలో పడ్డారు. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి విడుదలయ్యే నీటి ఆధారంగా 5,03,288 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఏటా ఆగస్టు మొదటి వారంలోనే నీటి విడుదల కావడంతో రైతులు రెండు పంటలు సాగు చేసేవారు. అయితే ఇప్పటి వరకు డ్యామ్‌లో ఆశించిన మేర నీరు లేకపోవడంతో రబీపై కూడా ఆశలు వదులుకోవాల్సి వస్తోంది.

తప్పని కన్నీటిసేద్యం: పోతిరెడ్డిపాడు దిగువన ఉన్న ఎస్సార్బీసీ కాల్వ కింద 1,88,788 ఎకరాలు, తెలుగుగంగ కాల్వ కింద 1,14,500 ఎకరాలు, కేసీ ఎస్కేప్ కాల్వ కింద రెండు లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. పోతిరెడ్డిపాడు ద్వారా నీటి విడుదల జరిగితేనే కాల్వల కిందున్న ఆయకట్టుకు సాగు నీరు అందుతోంది. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 783.30 అడుగుల నీటిమట్టం ఉంది. మరో 70.7 అడుగుల నీటిమట్టం పెరిగితేనే పోతిరెడ్డిపాడు ద్వారా నీటి విడుదల జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ క్రమంలో ఇప్పట్లో శ్రీశైలం జలాశయంలో ఏ కోసాన నీటి మట్టం పెరిగే అవకాశాల్లేవు. గత రెండేళ్లుగా ఆగస్టు మొదటి వారంలోనే నీటి విడుదల అవుతోంది. 2015లో ఆగస్టు 1 నాటికి శ్రీశైలం జలాశయంలో 802.70 అడుగుల నీటిమట్టం ఉండగానే ఆగస్టు 5న పోతిరెడ్డిపాడు నుంచి నీటిని విడుదల చేశారు. 2016 ఆగస్టు 1న శ్రీశైలం జలాశయంలో 822 అడుగుల నీటిమట్టం ఉండగా ఆగస్టు 2న పోతిరెడ్డిపాడు నుంచి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది ఆగస్టు మాసం ముగుస్తున్నా ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో కేవలం 783.30 అడుగుల నీటిమట్టం మాత్రమే ఉంది.

రబీకి నీరందేనా: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఖరీఫ్ సీజన్ రైతులకు కన్నీటిని మిగిల్చింది. వర్షాలు లేక, కాల్వలకు నీరు లేక భూములు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. మరో వైపు శ్రీశైలం జలాశయంలోకి ఆశించిన స్థాయిలో వరదనీరు చేరక పోవటంతో రబీ సాగుపై రైతులు ఆందోళన చెందుతున్నారు. వరుణుడు కరుణించి సంవృద్ధిగా వర్షాలు కురిసి శ్రీశైలం జలాశయం త్వరగా నిండితే తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ ఎస్కేప్ కాల్వల రబీపంటలనైనా సాగుచేసుకోవచ్చుననే ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎస్‌ఈకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కర్నూలు (రాజ్‌విహార్): విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ నుంచి విద్యుత్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తమిళనాడు తరహాలో వయస్సు, విద్యార్హతతో అవసరం లేకుండా రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పదేళ్ల సర్వీసు పూర్తయిన కార్మికులకు తగిన జీత భత్యాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 30వ తేదీ తరువాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్‌ఈ భార్గవరాముడికి సమ్మె నోటీసులు అందజేశారు. ఆందోళనలో కాంట్రాక్టు కార్మికుల సంఘం రీజినల్ కార్యదర్శి రాజగోపాల్ రావు, నాయకులు భాస్కర్, భీమేష్ ఆచారి పాల్గొన్నారు.

శ్రీశైలంలో హాస్యనటి శ్రీలక్ష్మి



శ్రీశైలం: శ్రీభ్రమరాంబ మల్లికార్జుస్వామివార్లను ప్రముఖ హాస్యనటి శ్రీలక్ష్మి దర్శించుకున్నారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఆదివారం మహా నందీశ్వర స్వామిని దర్శించుకొని మల్లన్న దర్శనార్థం శ్రీశైలం వచ్చినట్లు తెలిపారు. దర్శకుడు జంధ్యాలతో తనకు హాస్యనటిగా పూర్తిస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. వందల సినిమాల్లో హాస్యనటిగా అవకాశం రావడంతో పేరు ప్రఖ్యాతులతో పాటూ అభిమానులను సంపాదించుకున్నానన్నారు.

ఉర్దూ యూనివర్సిటీ భవనానికి త్వరలో శంకుస్థాపన

- వీసీ ముజఫర్‌అలీ వెల్లడి

కర్నూలు సిటీ: వచ్చే నెలలో ఉర్దూ యూనివర్సిటీ భవనానికి శంకుస్థాపన చేస్తామని వీసీ ముజఫర్ అలీ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నగరంలో ఏర్పాటు చేసిన ఉర్దూ యూనివర్సిటీలో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో ఎలాంటి అక్రమాలు జరుగలేదన్నారు. యూనివర్సిటీలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. నియమనిబంధనలకు అనుగుణంగానే అన్ని నియమాకాలు జరిగాయన్నారు. ఓర్వకల్లు సమీపంలో యూనివర్సిటీకి కేటాయించిన భూమికి హద్దులు గుర్తించామన్నారు.

బాధ్యులను అరెస్టు చేయాలి


శివకృష్ణను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): నందికొట్కూరు రోడ్డులో ఉన్న బీటీఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్న శివకృష్ణపై హత్యాయత్నం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. దుండగుల దాడిలో గాయపడిన శివ కృష్ణను సోమవారం పెద్దాసుపత్రిలో సీపీఎం నాయకులు పరామర్శించారు. ఇంటి స్థలం వివాదంలో శివకృష్ణపై దాడి చేసిన రౌడీ ముకలు ప్రసాదరెడ్డి, హబీబ్, చంద్రశేఖర్, అవులయ్యలను తక్షణ అరెస్టు చేయాలన్నారు. లేదంటే పోలీసు స్టేషన్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయ కులు వీరన్న, రాధాకృష్ణ, మహమూద్, నిరంజన్ పాల్గొన్నారు.

రవీంద్రలో అలరించిన సాంస్కృతిక పోటీలు


బృంద చర్చల్లో మాట్లాడుతున్న విద్యార్థి

కర్నూలు సిటీ: నగర శివారులోని వెంకయ్య పల్లె దగ్గర ఉన్న రవీంద్ర మహిళ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం ఎన్ఎస్ఎస్, ఐఎస్‌టీఈ ఆధ్వర్యంలో సాంస్కృతిక పోటీలు నిర్వహిం చారు. పాటలు, వ్యాసరచన. వక్తృత్వ, సెమి నార్, డిబెట్ తదితర పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జి.ఎస్.టి బిల్లు అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు చక్కగా ప్రసం గించారు. 'సమాజంలో గొప్ప వ్యక్తులుగా గుర్తింపు పొందిన మహిళలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ కాలేజీ చైర్మన్ జి.వి.ఎం మోహన్‌కుమార్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయవచ్చునన్నారు. కాలేజీ వైస్ చైర్మెన్ జి.వంశీధర్, ప్రిన్సిపాల్ డా.సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ అధికారిణి బి.శ్రీదేవి, ఐఎస్‌టీఈ కన్వీనర్ సి.అహల్య, ప్రోగ్రామ్ అధికారి ఎం.అనంతలక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

పాణ్యం: స్థానిక చెంచు కాలనీలో కొండయ్యకు చెందిన ఇల్లు.. వర్షానికి సోమవారం తెల్లవారు జామున కూలిపోయింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉన్నంటుండి పైనుంచి మట్టి పడడంతో కుటుంబ సభ్యులు బయటకు పర గులు తీశారు. దీంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మిద్దె పూర్తిగా తడిసిపోయి నట్లు కొండయ్య తెలిపారు. సమాచారం తెలుసుకున్న వీఆర్‌ఓ సురేష్ నాథ్‌రెడ్డి... కూలిన ఇంటిని పరిశీలించారు.

స్తంభమెత్తు నిర్లక్ష్యం

- దూరం దూరంగా విద్యుత్ స్తంభాలు
- ఇళ్లకు సర్వీసు వైర్లు తీసుకెళ్లడంలో ఇబ్బందులు
- వెలగని వీధి దీపాలు.. ఇక్కట్లలో కాలనీవాసులు


దూరంగా విద్యుత్ స్తంభం


లెక్చరర్స్ కాలనీలో దారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు

మాధవనగర్, లెక్చరర్స్ కాలనీ (కల్లూరు):

కల్లూరు అర్బన్‌లో విద్యుత్ స్తంభాల ఏర్పాటులో అధికారులు అలసత్వం వహి స్తున్నారు. ఫలితంగా ఇళ్లకు విద్యుత్ సర్వీసు వైర్లు తీసుకెళ్లడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్బన్ పరిధిలోని 20వ వార్డులో మాధవనగర్, కిసాన్‌నగర్, లెక్చరర్స్ కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, శ్రీనగర్ కాలనీ, టెలికం నగర్, ధనలక్ష్మీనగర్, మారుతి మెగాసిటీ, వెంకట రెడ్డితోట కాలనీ, కమలానగర్, ఆరోరా నగర్ తదితర కాలనీలున్నాయి. అవసర మైన విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో కర్రలను పాతుకుని సర్వీసు వైర్లను తీసుకె ళ్లాల్సిన దుస్థితి నెలకొంది. స్తంభాలు దూరంగా ఉండటంతో వీధి దీపాల కాంతి కూడా కొంత ప్రాంతం వరకే ఉంటోంది. వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి వేయడం లేదు. రాత్రి సమయంలో చిమ్మ చీకట్లో రాకపోకలు సాగించేందుకు కాల నీవాసులు భయాందోళన చెందుతున్నారు. దారులకు ఇరువైపులా ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరగడంతో విష పురు గుల సంచారం అధికంగా ఉంది. ఈ కాల నీల్లో పందులు విచ్చలవిడిగా సంచరిస్తు న్నాయి.

స్తంభాలు ఏర్పాటు చేయాలి

వీధి స్తంభాల మధ్య దూరం సుమారు 50 నుంచి 70 అడుగుల వరకు ఉంది. వీటి మధ్య నున్న ఇళ్లకు విద్యుత్ సర్వీసు వైర్లు తీసుకెళ్ల డంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్తంభాల మధ్య దూరం కనీసం 25 నుంచి 30 అడుగులు ఉండేలా చూడాలి. కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి.

– *సుబ్బారావు, కిరాణం దుకాణ యజమాని*

వీధి లైట్లు వేయాలి

వీధి లైట్లు వెలగకపోయినా అధికారులు స్పందించడం లేదు. వారాలు తరబడి మరమ్మ తులు చేపట్టకపోవడంతో చీకట్లో రాకపోకలు సాగించలేకపోతున్నాం. ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరగడంతో విషపురుగుల సంచారం అధికంగా ఉంది. పందుల బెడదనుంచి కాలనీ వాసులను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– *రామాంజనేయ రెడ్డి, లెక్చరర్స్‌కాలనీ*

స్వైన్‌ఫ్లూపై అప్రమత్తంగా ఉండండి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పి.చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్): స్వైన్‌ఫ్లూ వ్యాధి పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ప్రభుత్వ సర్వ జన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ చెప్పారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో స్వైన్‌ఫ్లూ వ్యాధిగ్రస్తులు వస్తే తీసుకో వాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో డెంగీ వ్యాధిగ్రస్తుల కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దాని కంటే ప్రమాదకరమైన స్వైన్‌ఫ్లూ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓపీకి వచి ్చన రోగుల్లో ఎవరికైనా స్వైన్‌ఫ్లూ లక్ష ణాలు ఉంటే వెంటనే స్వాప్ పరీక్ష చేయించాలని, వారికి వ్యాధినిర్ధారణ అయితే ప్రత్యేక విభాగంలో ఉంచి వైద్యం అందించాలన్నారు. ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డెంగీ, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధుల కోసం ఇన్‌ఫెక్షన్ కమిటీని నియమిస్తున్నామన్నారు. కో ఆర్డినేటర్‌గా డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ నరసింహులు, సభ్యులుగా డాక్టర్ రమాదేవి, డాక్టర్ ఇందిరతో పాటు ఈఎన్‌టీ, టీబీసీడీ, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజి విభాగం వైద్యులుంటారని తెలిపారు. డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ ఈ సంవత్సరం మన దేశంలో స్వైన్‌ఫ్లూ రోగుల సంఖ్య 22,186గా ఉందన్నారు. అధికంగా మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఉన్నట్లు తెలిపారు. ఆయా రాష్ట్రాల నుంచి మన ప్రాంతానికి వచ్చేవారు, అక్కడికి వెళ్లి వచ్చేవారి కారణంగా ఈ వ్యాధి ఇక్కడా వ్యాపిస్తుందన్నారు. ప్రస్తుతం మన దేశంలో ప్రతి సంవత్సరం ఈ వ్యాధితో 1094 మంది చనిపో తున్నారని చెప్పారు.

విఘ్నేశా.. నమోస్తుతే


వినాయకుడిని దర్శించుకుంటున్న గౌరు దంపతులు



నృత్యం చేస్తున్న యువకుడు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మాధవనగర్‌లోని శివరామాలయ పార్కులో ప్రతిష్ఠించిన వినాయకుడికి నాలుగోరోజు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, ఆయన సతీమణి శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డిలు గణప య్యను దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేకమైన సెట్టిం గులతో ఏర్పాటు చేసిన వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్థానికులను అలరించాయి.

మహిమాన్వితుడు లతీఫ్ లావుబాలీ

- రేపటి నుంచి ఉరుసు ప్రారంభం


లతీఫ్‌లావుబాలీ దర్గా ఏరియల్ వ్యూ

పాతబస్తీ(కర్నూలు, ఓల్డ్‌సిటీ): హజరత్ సర్కార్ సయ్యద్ లతీఫ్ లావుబాలి రహ్మతుల్లా అలై మహిమాన్వితుడికి వెలుగొందుతు న్నాడు. రేపటి నుంచి లావుబాలీ దర్గా ఉరుసు ప్రారంభమవుతుం ది. తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. పెద్ద ఎత్తున కవితా సమ్మేళనం (ముషా యిరా) జరుగుతుంది. ఈ సందర్భంగా లావుబాలీ దర్గాపై ప్రత్యేక కథనం. 'సర్కార్ లావుబాలీ.. మహబూబ్‌సుభానీ 15వ తరానికి చెందిన సంతానం. సిరియా దేశంలోని హమాలో పుట్టారు. మనదేశంలోని బీజాపూర్, హైదరాబాద్‌లోని గోల్కొండ, అలంపూర్ తదితర ప్రాంతాలలో ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ మానవాళిని సన్మార్గంలో నడిపించారు. తర్వాత ఆయన కర్నూ లులో స్థిరపడ్డారు. సమస్యలుండే వారు లావుబాలీని కుల, మతా లకు అతీతంగా కలిసి చెప్పుకునేవారు. వాటిని ఆయన పరిష్కరిం చేవారు. ఆ కాలంలో విజయనగర సామ్రాజ్యంలో ఉన్న కర్నూలుకు రాజగోపాల్ గవర్నర్‌గా ఉండేవాడు. ఈయన ఏకైక కుమార్తె పాముకాటుకు గురై మృతి చెందింది. బాధతో ఆ విషయం సర్కార్ లావుబాలీకి చెప్పడంతో ఆయన ఆ బిడ్డకు మరలా జీవితం ప్రసాదిస్తానని ధైర్యం చెప్పారు. తన ఆజ్ఞతో పాములను పిలిపిం చారు. అందులో గవర్నర్ బిడ్డకు కాటువేసిన పాము ముందుకొచ్చి విషాన్ని పీల్చేసి చనిపోయింది. బిడ్డ బతికింది. సర్కారు మహిమ లను మెచ్చి రాజగోపాల్ తన సిబ్బందితో సహా సర్కార్ లావుబాలీ వద్ద శిష్యరికం పొందారు. ఈ ఘటన 400 ఏళ్ల క్రితం జరిగినా ఆ మహిమ ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది. దర్గా ఉత్తర భాగంలోని ఇసుకను ఇంటి పరిసరాల్లో చల్లుకుంటే విషపురుగు చేరదనేది భక్తుల నమ్మక'మని దర్గా సజ్జాదే నషీన్ ఖల్ఫాయేఅక్బర్ సయ్యద్‌షా హాషిం ఆరిఫ్‌పాషా ఖాద్రి తెలిపారు.

సాక్షి
కర్నూలు | మంగళవారం | ఆగస్టు | 29 | 2017
Portal Updates:
www.sakshieducation.com
→ 264 Assistant & Assistant Manager Posts at LIC HFL
→ IBPS RRBs Officers & Assistants Online Practice Tests
→ AU: B.Sc. II Semester (CBCS) May 2017 Exam Results
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్టైతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'దయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?





    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌల్లీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టైతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.



Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2,... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..


Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్షైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి


పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



రంగులు వేయండి



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఆట.. కరువైన ఆదరణ!

- క్రీడలపై సర్కారు వివక్ష
- సౌకర్యాలున్నా కోచ్‌లు లేరు
- స్పోర్ట్స్ హాస్టల్ ఎంపికలో జిల్లాకు అన్యాయం

• నేడు జాతీయ క్రీడా దినోత్సవం

కర్నూలు (టౌన్):

క్రీడా పోటీల నిర్వహణ, కోచ్‌ల నియామకం, వసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం, వ్యక్తిగత క్రీడాంశాలైన ఫెన్సింగ్, బాక్సింగ్, ఆర్చరీ, రైఫిల్, షూటింగ్‌కు క్రీడా పరికరాలు కూడా సరఫరా చేయకపోవడం ఇందుకు నిదర్శనం. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలు నిర్మించాలని నిర్ణయించినా చాలా వరకు పనులు పూర్తి కాలేదు. పూర్తయిన వాటిలో సైతం సిబ్బంది నియామకం లేకపోవడంతో నిరుపయోగంగా ఉండిపోయాయి. కర్నూలుకు సంబంధించి స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో రూ.6 కోట్లు వెచ్చించి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మించారు. నిర్మాణ పనులు గత ఏడాదే పూర్తయినా ఇప్పటి వరకు అధికారికంగా ప్రారంభించకపోవడం గమనార్హం. దీంతో జిమ్నాస్టిక్స్, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, హ్యాండ్‌బాల్ క్రీడలకు వసతులున్నా ప్రారంభించకపోవడంతో ఉపయోగించుకునే వీలు లేకుండా పోయింది.

కోచ్‌ల కొరత..

దేశవ్యాప్తంగా 36 క్రీడలకు గుర్తింపు ఉండగా కబడ్డీ, యోగా, ఖో–ఖో క్రీడలను మినహాయిస్తే మిగతా 33 క్రీడలకు కోచ్‌లు లేకపోవడం క్రీడాకారులకు సమస్యగా ఉంది. రాష్ట్రంలో 1993 నుంచి కోచ్‌ల నియామకం చేపట్టడం లేదు. ఇటీవలే నూతన క్రీడా పాలసీని అమలులోకి తెచ్చినా కోచ్‌లను మాత్రం నియమించలేదు. ఎన్‌ఐఎస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్) సర్టిఫికెట్ ఉంటేనే కోచ్‌లకు అవకాశం ఉంటుంది. అయితే అంత మొత్తంలో వేతనాలు చెల్లించలేకపోవడంతో కోచ్‌ల సమస్య తీవ్రంగా ఉంది. దీంతో క్రీడల విషయంలో జిల్లాకు ఆశించిన మేర పేరు ప్రఖ్యాతులు రావడం లేదు.

మనకు స్పోర్ట్స్ హాస్టల్ నిల్..

రాష్ట్రంలో 13 జిల్లాలుండగా పన్నెండింటికి స్పోర్ట్స్ హాస్టళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం కర్నూలును మాత్రం విస్మరించింది. స్పోర్ట్స్ హాస్టల్ ఉంటే ఎంతో మంది క్రీడాకారులు మరింతగా సాధన చేసి క్రీడారంగంలో రాణించే అవకాశం ఉండేది. అలాగే క్రీడలకు సంబంధించి బడ్జెట్ విడుదలలో కూడా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది. జిల్లాస్థాయిలో క్రీడలు నిర్వహిస్తే రూ. 3 లక్షలు, జాతీయ స్థాయిలో అయితే రూ. 9 లక్షలు క్రీడాకారుల ప్రయాణ ఖర్చులకు ఇవ్వాలని ఆదేశాలున్నా పట్టించుకోకపోవడం గమనార్హం.



కోచ్‌లుంటే మరిన్ని విజయాలు..

కర్నూలు ఉస్మానియా డిగ్రీ కాలేజీకి చెందిన షేక్ జాఫ్రీన్ టెన్నిస్ క్రీడాకారిణిగా రాణించి భారత దేశానికి డెఫ్ టెన్నిస్‌లో కెప్టెన్‌గా కొనసాగుతోంది. గత జూలై 18 నుంచి 30 వరకు సూసన్(టర్కీ) రాష్ట్రంలో డెఫ్ ఒలిపింక్స్‌లో డబుల్స్‌లో ఇండియాకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించింది. ఇదే ఏడాది చెన్నైలో నిర్వహించిన 21 వ జాతీయ స్థాయి క్రీడల్లో బంగారు పతకం సాధించింది. అలాగే గోస్పాడు మండలానికి చెందిన పాతూరి లావణ్య రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తోంది. గత జూన్ 27 నుంచి జూలై 2 వరకు చైనా నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో ఇండియా తరపున ప్రాతినిధ్యం వహించింది. ఆర్థిక ఇబ్బందులు వేధిస్తున్నా కోచ్‌లు లేకున్నా ఇలాంటి వారు అతికష్టంమీద రాణిస్తున్నారు. అదే కోచ్‌లను నియమించి ప్రోత్సహిస్తే మరింత మంది క్రీడాకారులు విజయాలు సాధించే అవకాశం ఉన్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.



జాఫ్రీన్, టెన్నిస్ క్రీడాకారిణి (ఇండియన్ కెప్టెన్)



నేడు జాతీయ క్రీడా దినోత్సవం..

1928, 1932, 1936 ఒలిపిక్స్ హాకీ క్రీడల్లో ఇండియాకు స్వర్ణ పతకాలు సాధించి పెట్టిన ధ్యాన్‌చంద్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజు ఆగస్టు 29న జాతీయ క్రీడాదినోత్సవంగా నిర్వహించుకున్నాం. ఈ సందర్భంగా క్రీడాకారులు, క్రీడా రంగంలో విశేష సేవ లందించిన వారిని సన్మానించడం ఆనవాయితీగా వస్తోంది.

కోచ్‌లు లేక ఇబ్బందులు..



జిల్లాలో గుర్తించిన క్రీడలకు కోచ్‌లు లేకపోవడం ఇబ్బందిగా ఉంది. విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే ఔట్‌సోర్సింగ్ ద్వారా నియామకాలుంటాయి. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు ఆథారిటీ ఆదేశాల మేరకు ఎంపికైన 5 క్రీడలకు టోర్నమెంటులు నిర్వహిస్తాం. జిల్లాలో స్టేడియాల నిర్మాణాలు పూర్తవుతున్నాయి. వాటికి కూడా సిబ్బందిని నియమించాలని కలెక్టర్‌కు విన్నవించాం. ఉడెన్ కోర్టు పనులు పూర్తి కానందునా జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించలేదు. – జగన్నాథరెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి

11 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

గోనెగండ్ల: శ్రీచింతలాముని రంగడు, నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 11 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు సోమవారం ఒక ప్రటకనలో తెలిపారు. గోనెగండ్ల హైస్కూల్ మైదానంలో రెండురోజులపాటు నిర్వహించే పోటీల్లో వరుసగా ఆరు స్థానాల్లో నిలిచిన జట్లకు నగదు బహుమతులు(రూ. 15,016, రూ.12,016, రూ.8,016, రూ.6,016, రూ.4,016, రూ.2016) అందిస్తామన్నారు. 12వ తేదీన షాట్‌పుట్ పోటీలు కూడా నిర్వహిస్తామని, మొదటి రెండు స్థానాల్లోని విజేతలకు రూ.1016, రూ.516 అందిస్తామని తెలిపారు. ప్రవేశ రుసుం కింద కబడ్డీ పోటీలకు రూ.250, షాట్‌పుట్ పోటీలకు రూ.316 చెల్లించి వచ్చే నెల 11వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్(ఎం.రంగస్వామి: 9951783663, 9989643383)లో సంప్రదించాలన్నారు.

డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలకు నోటిఫికేషన్

కర్నూలు సిటీ: శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో చదివి ఫెయిలైన వారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ జే.శ్రీరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫెయిలైన వారికి ఇప్పటికే మూడుసార్లు అవకాశం ఇచ్చామన్నారు. సబ్జెక్టులు మిగిలిన వారు చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎగ్జామ్ ఫీజు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఖాతా నెంబర్: 34233445841)లో మాత్రమే చెల్లించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కె యూనివర్సిటీ, అనంతపురం అడ్రసుకు పంపాలన్నారు. ఫీజులు, దరఖాస్తుకు సంబంధించిన ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్(www. skuexams. in)ను సందర్శించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయం దిశగా సాగుదాం

- రైతులకు గుంటూరు ఏడీఏ పిలుపు
- జలకనూరు క్లస్టర్‌లో పంటల పరిశీలన

మిడుతూరు: పంటల సాగులో పెరిగిపోతున్న పెట్టుబడుల నేపథ్యంలో అసలు పెట్టుబడే లేని ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని కయిషనరేట్ ఆఫ్ గుంటూరు (రైతు సాధికార సంస్థ) ఏడీఏ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మండలపరిధిలోని జలకనూరు క్లస్టర్‌లో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన పంటలను ఆయన సోమవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. అధిక దిగుబడుల సాధన కోసం రసాయన ఎరువులు, పురుగు మందులు విచ్చలవిడిగా వినియోగిస్తుండడం వల్ల భూములు నిస్సారమవుతున్నాయన్నారు. ఈ క్రమంలో సుభాష్‌పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. 2015–16లో జిల్లాలో 11 క్లస్టర్లను ఎంపికచేసుకొని 55 గ్రామాల్లో , 2016–17లో 131 క్లస్టర్లలో 704 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టినట్లు తెలిపారు. 5 సంవత్సరాల్లో 5లక్షల మందితో 5లక్షల హెక్టార్లలో ప్రకృతివ్యవసాయం చేపట్టేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కల్గిన రైతులకు 2016 జనవరిలో కాకినాడ, సెప్టెంబర్‌లో తిరుపతిలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ ఆంజనేయులు

పంటల పరిశీలన..

గ్రామ రైతులు సాగు సేంద్రీయ, రసాయన విధానంలో సాగు చేసిన పత్తి, మిరప పంటలను ఆంజనేయులు పరిశీలించారు. సేంద్రీయ ఎరువులు వినియోగించి సాగు చేసిన పంటల్లో మిత్ర పురుగులు కనిపిస్తున్నట్లు చెప్పిన ఆయన వాటి కారణంగా పంటలకు ప్రయోజనాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టే గ్రామాల్లో 'పొలం పలకరిస్తుంది' పేరుతో కార్యక్రమాలు నిర్వహించి ప్రకృతి వ్యవసాయం, సాధారణ విధానంలో సాగు చేసిన పంటల్లో తేడాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీపీఎంయూ శేషాద్రి, ఏఓ కృష్ణారెడ్డి, ట్రైనర్ మధు, సీపీ దేవదానం తదితరులు పాల్గొన్నారు.





సహస్ర దీపాలు వెలిగిస్తున్న అర్చకులు.. ఉత్సవమూర్తులు



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, అర్చకులు, భక్తులు

వెండి రథంపై ఆది దంపతులు

శ్రీశైలం: శివునికి అత్యంత ప్రీతికరమైన సోమవారం సాయంత్రం స్వామి అమ్మవార్లు వెండి రథంపై కొలువుదీరి ఆలయ ప్రాంగణంలో ఊరేగితూ భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను సహస్రదీపాలంకరణ మంటపానికి చేర్చారు. అక్కడ విశేషపూజల అనంతరం వేదమంత్రోచ్చరణల మధ్య స్వామిఅమ్మవార్లకు సహస్రదీపార్చన నిర్వహించారు. అనంతరం వెండిరథంపై ఆవహింపజేసి ఉత్సవమూర్తులను ఆలయప్రదక్షిణ చేయించి గర్భాలయ దక్షిణ ద్వారం వద్దకు చేర్చారు. భక్తులు అశేషంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని తరించారు.

అగ్రపూజ్యాయ

ఏకదంతాయ

- జిల్లావ్యాప్తంగా కొలువుదీరిన 6 వేల వినాయక విగ్రహాలు
- కర్నూలులోనే 1500 గణేశులు
- మట్టి గణనాథుల వైపు ప్రజల చూపు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు):

గణేశ్ ఉత్సవాల సందర్భంగా గణనాథుల సందడి కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఆరు వేలకు పైగా భారీ వినాయక విగ్రహాలు కొలుదీరాయి. కర్నూలు నగరంలోనే 1500లకుపైగా విగ్రహాలు పూజలందుకుంటున్నాయి. ఈసారి మట్టి వినాయక విగ్రహాలపై జనాలు మొగ్గు చూపారు.

పర్యావరణ చైతన్యం..

పర్యావరణ వేత్తలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు మట్టి గణపయ్యలపై ఎక్కువగా మొగ్గు చూపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలతో నదులు, చెరువులు, బావులు కలుషితమవుతున్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాల కొనుగోలుకు ప్రజలు మొగ్గు చూపారు. విస్తృతమైన ప్రచారంతోనే ప్రజల్లో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఇదే నినాదాన్ని భవిష్యత్‌లోనూ విస్తృత పరిస్తే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలకు పూర్తి స్థాయిలో పులిస్టాప్ పెట్టే అవకాశం ఉంది.

పెరిగిన ధరలు..

జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన విగ్రహాలు ఒక మోస్తరు నుంచి భారీవే. ఎనిమిది అడుగుల నుంచి 25 అడుగుల ఎత్తున విగ్రహాలు ఉన్నాయి. ఇందులో కర్నూలులో ఎక్కువగా భారీ విగ్రహాలు కనిపిస్తున్నాయి. గతంతో పోల్చుకుంటే ఈసారి విగ్రహాల ధర పెరిగింది. గతేడాది 20–25 అడుగుల మధ్య విగ్రహాలు లక్ష నుంచి రూ.1.50 లక్షలు ఉండేవి. ఈసారి అదే విగ్రహాలు రూ.1.30 నుంచి రూ.1.65 లక్షల వరకు ధర పలికాయి. అయినా యువకులు చందాలు వేసుకొని విధిలో గణనాథులను కొలువు దీర్చారు. దాదాపు 15 అడుగుల విగ్రహాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పల్లెల్లో మూడు రోజులకే నిమజ్జన కార్యక్రమాలను చేపట్టారు. కర్నూలులో 9వ రోజు, ఆదోని, నంద్యాలలో 5వ రోజు మంగళవారం నిమజ్జన కార్యక్రమాలను చేపడుతారు.


రాంజల రోడ్డులో కొలువుదీరిన భారీ గణపతి

మంచి పరిణామం:

ఈ సారి మట్టి వినాయక విగ్రహాలనే అధికంగా కొలువుదీర్చారు. ఇది మంచి పరిణామం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో పర్యావరణానికి ఇబ్బంది. వచ్చే ఏడాది అన్ని మట్టి వినాయక విగ్రహాలే కొలువు దీరాలి. ఇందుకు పెద్ద ఎత్తున గణేష్ కేంద్ర మహోత్సవ కమిటీ కృషి చేస్తుంది.

– కాశీ విశ్వనాథ్, గణేష్ కేంద్ర మహోత్సవ కమిటీ సభ్యుడు, కర్నూలు

అమృత భాషగా మారుద్దాం..



అమ్మ పాలలోని కమ్మదనం తెలుగు భాషలోనే మిలితమై ఉంది. అందుకే పల్లెభాషలో ఉన్నంత సొగసు నాగరిక భాషలో రాదు. వ్యవహారిక భాషలో ఉన్నంత ఆత్మీయత గ్రాంథిక భాషలో రాదు. గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషకు జీవం పోసి దానినే సాహిత్య భాషగా మార్చారు. తెలుగును ప్రస్తుత తరం మృతభాషగా మార్చడం కాదు.. దానిని అమృతభాషగా భావించి అనునిత్యం తెలుగు భాషా ఔన్నత్యానికి కృషి చేయాలి.

– వెల్దండి శ్రీధర్, కర్నూలు

మట్టి పరిమళానికి ప్రతిబింబం



తెలుగు భాషలో సొగసైన సామెతలు, మధురమైన నుడికారాలు, సొంపైన పలుకుబళ్లు ఉండటంతో ఆ భాష మాధుర్యం ద్విగుణీకృతమయ్యింది. తెలుగు భాషలోని మాండలికాలు ఆయా ప్రాంతాల మట్టి వాసనను పరిమళింపజేస్తున్నాయి. మాటకు సహజత్వపు రెక్కలనిచ్చి స్వేచ్ఛగా ఎగరేలా చేసేదే మాండలికం. వర్ధమాన రచయితలు తెలుగు మాండలికాన్ని తమ కథల్లో రాస్తూ దాని గుబాళింపును పరివ్యాప్తం చేస్తున్నారు.

– గుండంపాటి విజయసారథి, కర్నూలు



అమ్మ భాష.. కమ్మనైన యాస

- కర్నూలు జిల్లాలో వ్యవహారిక భాషా ఉద్యమం
- కర్నూలు మాండలికంలో కథా రచన
- మాతృ భాషకు పెద్దపీట





అమ్మ నుంచి నేర్చుకున్న కమ్మనైన తెనుగు.. పాలు, పెరుగు కన్న.. జున్ను, వెన్న కన్న .. నారికేళ పాకము కన్న.. నారింజ రసము కన్న మిన్నయైన మాధుర్యం..అన్నారు తెలుగు భాషా ప్రేమికులు. అష్టావధానం వంటి అపురూపమైన, అరుదైన, అద్వితీయమైన ప్రక్రియ ప్రపంచంలో ఒక్క తెలుగు భాషలో మాత్రమే ఉంది. సి.పి.బ్రౌన్ వంటి ఆంగ్ల మేధావి తెలుగు భాషలోని మాధుర్యానికి మైమరచిపోయి.. వేమన తెలుగు పద్యాలను ప్రపంచానికి పరిచయం చేశారు. పది భాషలు నేర్చుకుని కన్నడ మాతృ భాషగా కల్గిన శ్రీకృష్ణదేవరాయలు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని చాటిచెప్పడమే తెలుగులోని మాధుర్యానికి తార్కాణం. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిన పండితోత్తములలో గిడుగు రామమూర్తి పంతులు ప్రముఖులు. ఆగస్టు 29, 1863లో శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో పుట్టి పెరిగిన గిడుగు..ఆదివాసీలు మాట్లాడే సవర భాషకు రచనా భాగ్యం కల్పించి..వ్యవహారిక భాషోద్యమానికి శ్రీకారం చుట్టారు. కర్నూలు జిల్లాలో వ్యవహారిక భాషా ఉద్యమం చురుగ్గా సాగుతోంది. ఇక్కడి రచయితలు.. కర్నూలు యాసలో రచనలు చేస్తున్నారు. మంగళవారం.. తెలుగు భాషా దినోత్సవం. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం..

– కర్నూలు(కల్చరల్)

- నేడు తెలుగు భాషా దినోత్సవం

వ్యవహారిక భాషలో కథా రచన చేసిన కర్నూలు జిల్లా రచయితలు ఎందరో ఉన్నారు. 1980లో కె.ఎస్.ఎస్.రాజు, తెలుగు మాండలికంలో కథలు రాశారు. శిష్టు కృష్ణమూర్తి అనే రచయిత లచ్చి పాటలు రాశారు. జానపద కవి గిరి రాజులు 'ఎన్నెల్లో నా లచ్చి' పేరుతో కర్నూలు మాండలికంలో జానపద గీతాలు రాసి ప్రచురించారు. ప్రముఖ జానపద కవి డాక్టర్ పోతన కర్నూలు మాండలికంలో ఉండే అనేక జానపద గీతాలు సేకరించి రేడియో ద్వారా ప్రసారం చేశారు.

మాండలిక పరిమళం..

కర్నూలు జిల్లాలో ఆదోని డివిజన్ పరిధిలో మొలగవల్లిలో పుట్టి పెరిగిన నాగప్ప గారి సుందర్రాజు ఆ ప్రాంతపు మండలికానికి పెద్దపీట వేస్తూ అచ్చం ఆ ప్రాంత యాసలో కథలు రాశారు. 'మాదిగోడు కతులు' పేరుతో ఆయన రాసిన ఈ కథా సంకలనంలో కథల పేర్లు కూడా కర్నూలు మాండలికంలో ఉన్నాయి. నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద... ఈరారెడ్డి మనవరాలి మింద మొనుసుండాది, జోరేసావు కత... ఇలాంటి ఆదోని ఆస్పరి ప్రాంతపు మాండలికంలోనే సుందర్రాజు కథలు రాసి కర్నూలు జిల్లా మాండలికానికి 'సాహిత్య భాష' గౌరవాన్ని కల్పించారు. అదే బాటలో వచ్చిన 'కథా సమయం' సంస్థ కథా రచయితలు జి.వెంకటకృష్ణ, హరికిషన్, టి. వెంకటేష్, ఇనాయతుల్లా, జి.ఉమామహేశ్వర్రావు చాలా కథల్లో కర్నూలు మాండలికాన్ని రాసి దాని సోయగానికి వన్నె తెచ్చారు. జి.వెంకటకృష్ణ – గరుడ స్తంభం, హరికిషన్ – మాయమ్మ రాచ్చాసి, ఇనాయతుల్లా – నిచ్చెన, ఉమామహేశ్వర్ – పరాయోళ్లు, వెంకటేష్ – ఏంటి కేడ్సాల... కథలు పూర్తిగా కర్నూలు మాండలికంలో ఉండటంతో అవి తెలుగు సాహితీ ప్రియుల దృష్టిని ఆకర్షించాయి. ఇప్పటికీ గిడుగు బాటలో వ్యవహారిక భాషకు సొగసులద్దుతూ కథలు రాస్తున్న వర్ధమాన రచయితలు కర్నూలు జిల్లాలో ఉన్నారు. మారుతి, జంధ్యాల రఘుబాబు, నాగమణి ఈ దిశగా కృషి చేస్తున్నారు.

మధురమైన భాష తెలుగు



తెలుగు భాష ప్రపంచంలోనే అత్యంత మధురమైనది వెలుగొందుతోంది. తెలుగు భాష మాట్లాడుతున్న వ్యక్తి శరీరంలోని నాడీ వ్యవస్థలో 72,000 న్యూరాన్లు క్రియాశీలకంగా పనిచేస్తాయని వైద్యుల పరిశీలనలో తేలింది. ప్రపంచంలోని ఏ ప్రాంతంలోని భాష మాట్లాడినప్పుడు కూడా శరీరంలో ఇటువంటి ప్రకంపనలు కలుగవు. తెలుగు భాషను దేశంలోనే అత్యుత్తమమైనదిగా కృష్ణదేవరాయలు వర్ణించారు. తెలుగులోని వ్యవహారిక భాషకు అగ్రతాంబూలమిచ్చిన గిడుగు పంతులుకు తెలుగు జాతి రుణపడి ఉంటుంది.

– డాక్టర్ విజయ్‌కుమార్, తెలుగు శాఖ అధ్యక్షుడు, సిల్వర్‌జూబ్లీ కళాశాల, కర్నూలు

కర్నూలు మాండలికం సొగసైనది



నేను తెలంగాణ, కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని తెలుగు మాండలికాల రచనలు చదివాను. కర్నూలు జిల్లాలో మొలగవల్లి ప్రాంతానికి చెందిన నాగప్పగారి సుందర్రాజు రాసిన మాండలికం చాలా అద్భుతమైనదిగా నాకు అనిపించింది. ఆదోని, ఆస్పరి ప్రాంతంలోని పల్లె భాషలోని యాసను ఆ రచయిత కళ్లకు కట్టినట్లుగా మన ముందు దృశ్యం కదులుతుందేమో అన్న సజీవంగా రాయడంతో ఆ భాష గుండెకు హత్తుకుంటుంది. కర్నూలు మాండలికం చాలా సొగసైనది. దీనిని జిల్లా రచయితలు పెంచి పోషించాల్సిన అవసరముంది.

– ఎ.వి.రెడ్డి, సాహిత్యాభిమాని

అగ్రతాంబూలం ఇవ్వాలి



ఆదికవి నన్నయ నుంచి ఆధునిక కవుల వరకు తెలుగు భాషలోని మాధుర్యాన్ని అడుగడుగునా ప్రతిబింబింపజేస్తూ అద్భుతమైన కావ్యాలు రచించారు. తెలుగు భాషలోని రామణీయకతకు సొగసులు దిద్దారు. ఎంత దూరమేగినా సొంత ఊరు అయినవారు అంతరాన ఉందురు... అన్నట్లు వ్యవహారిక భాష తెలుగు వారినందరినీ ఒక చోటకు చేర్చి తెలుగు గుమ్మానికి తోరణాలుగా మారుస్తుంది. పల్లెల్లో మాట్లాడే వ్యవహారిక భాష ప్రతి ఒక్కరి గుండెకు హత్తుకుంటుంది... ఏదో తెలియని గమ్మత్తును అందిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ వ్యవహారిక భాషకు అగ్రతాంబూలం ఇవ్వాలి.

– కళ్యాణదుర్గం స్వర్ణలత, కర్నూలు



పరమేశ్వరుని అవతారంలో పార్వతీ పుత్రుడు,


వృక్ష గణపతి


రైతు గణపతి


క్రాంతి నగర్‌లో బాహుబలి-2 వినాయకుడు

గణనాయకం..అపురూపం


మండిగిరిలో గరుడ పక్షిపై ఏక దంతుడు

హైందవ సంప్రదాయంలో తొలిపూజ అందుకునే గణనాథుడు ఆదోని పట్టణంలో వివిధ రూపాల్లో వెలిశారు. ఎంఐజీ కాలనీ రాంజల రోడ్డులో ఆదిశేషుడి అవతారంలో, గణేశ్ సర్కిల్‌లో మహరాజ్ గణపతిగా, క్రాంతి నగర్‌లో బాహుబలి-2 వినాయకుడి కొలువు దీరాడు. మండిగిరిలో గరుడ పక్షిపై భక్తులకు దర్శనమిచ్చాడు. హవన్నపేటలో పరమేశ్వరుడి రథం లాగుతూ తల్లిదండ్రుల ప్రేమను చాటుతూ కనువిందు చేశాడు.

- ఆదోని అర్బన్

- ఆదోని పట్టణంలో 34 మట్టి వినాయక విగ్రహాలు
- ప్రత్యేక వేదికలపై కొలువు దీరిన గణనాథులు

'మట్టి' దళపతి

ఆదోని: వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకుల్లో చైతన్యం వెల్లివిరిసింది. ఆదోని పట్టణంలో అధికారికంగా 312 చోట్ల గణపయ్యలను నిర్వాహకులు కొలువు దీర్చారు. ఇందులో ఐదు అడుగుల నుంచి 18 అడుగుల ఎత్తుతో ఉన్న 34కు పైగా మట్టి గణపయ్యలు ఉన్నాయి. గత సంవత్సరం కేవలం 4 మాత్రమే మట్టి గణపతులు కొలువు దీరారు. రసాయనాలతో తయారైన వినాయకులను ప్రతిష్ఠించి సాగు, తాగు నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి హాని జరుగుతోందని సామాజికవేత్తలు చేసిన ప్రచారం చవితి ఉత్సవాల నిర్వాహకల్లో ఆలోచన రగిల్చింది. దీంతో చాలా మంది రసాయనాలతో తయారైన విగ్రహాల స్థానంలో మట్టితో తయారు చేసి ప్రకృతి సిద్ధమైన రంగులు అద్దిన గణనాథులనే మాత్రమే కొలువుంచారు. దీంతో అన్ని వర్గాల్లోనూ హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. ఉత్సవాల కేంద్ర కమిటీ నేతృత్వంలో వీహెచ్‌పీ కార్యాలయంలో ఉగ్రనరసింహ స్వామి అవతారంలోని మట్టి గణపయ్య బక్తులకు దర్శనం ఇస్తున్నారు. షరాఫ్ బజారులో కాళభైరవుడితో పాటు మండగిరి, మేదరిగేరి, ఎమ్మిగనూరు క్రాస్ రోడ్డు, బుడ్డేకల్లు, సంతపేట, హావన్నపేట, నారాయణ గుంత మొత్తం 34 చోట్ల మట్టి గణపయ్యలు భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నారు. ఇందులో ఐదు అడుగుల నుంచి 18 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలు ఉన్నాయి. మిగిలిన వారు కూడా మట్టి గణపయ్యలను కొలువు దీర్చిన నిర్వాహకులను స్ఫూర్తిగా తీసుకోవాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు.


వీహెచ్‌పీ కార్యాలయంలో కొలువు దీరిన మట్టి గణపయ్య

మూడేళ్లుగా మట్టి వినాయకుల కొలువు



మేము 27 ఏళ్లుగా వినాయకుడిని ప్రత్యేక వేదికపై కూర్చోపెడుతున్నాం. రసాయనాలతో కూడిన గణపయ్యలను కొలువు దీర్చి తాగు నీటిలో నిమజ్జనం చేయడం మంచిది కాదనే అభిప్రాయం ఉండేది. అందుకే మూడేళ్లుగా మట్టి గణపయ్యను కొలువు దీర్చుతున్నాం.

–హస్‌ముఖ: ప్రత్యేక వేదిక నిర్వాహకుడు, షరాఫ్ బజార్

పవిత్రత పరిరక్షణ



రసాయనాలతో కూడిన విగ్రహాలను పూజించి నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల ప్రజలకు, పర్యావరణానికి కొంత కీడు జరుగుతోంది. దేవదేవుడు కీడును హర్షించడు. మట్టితో చేసిన గణనాథుల శిథిలాలు నిమజ్జనం తరువాత నీటిలో కలిసిపోతాయి. పవిత్రత పరిరక్షణకు ఇదో మార్గమని మా అభిప్రాయం. అందుకే మట్టి వినాయకుడిని కొలువు దీర్చాం.

– శరణబసవ, ఉత్సవ వేదిక నిర్వాహకుడు, మారాతాగేరి

అపరాధం జరుగుతోంది



వేదికలపై కొలువు దీరిన మహా గణపయ్యను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తాం. అనంతరం నీటి వనరుల్లో నిమజ్జనం చేస్తాం. అయితే విగ్రహాల తయారీకి వినియోగించిన ఇనుప చువ్వలు, వెదురు కర్రల కోసం కొంత మంది విగ్రహాలను బయటకు తీసి పగులుగొడుతున్నారు. కాళ్లతో తొక్కుతున్నారు. వెదురు కర్రలను పొయ్యిలో పెట్టుకునే వారు కూడా చాలా మంది ఉన్నారు. మేము ఎంతో పవిత్రంగా పూజించిన దేవుడికి ఇది అపరాధమని బాధ కలిగింది. అందుకే మట్టితో చేసిన విగ్రహం ఏర్పాటు చేశాం. ఇక ఏ బాధ ఉండదు.

– నాగరాజు, వేదిక నిర్వాహకుడు, సంతపేట

లంబోదరుడి లడ్డూ రూ.1,16,000

మిడుతూరు: మండలంలోని చౌట్కూరు గ్రామంలో లంబోదరుడి లడ్డూ రూ.1,16,000 పలికింది. గ్రామానికి చెందిన శ్వేత బోర్‌వెల్స్ అధినేత మధుసుధన్‌రెడ్డి దీనిని దక్కించుకున్నారు. లడ్డూ వేలం అనంతరం గణనాథున్ని మేళతాళలలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గంగమ్మ ఒడికి చేర్చారు. నిమజ్జనోత్సవంలో యువత సందడి చేసింది. 49–బన్నూరు గ్రామంలోనూ గణేశ్ నిమజ్జనం వేడుకగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నాగరాజారావు, గోపాల్‌రెడ్డి , మాణిక్యరెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘన నిమజ్జనం


సోమవారం బేతంచెర్ల పట్టణంలో నిజమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు